ప్రో॥ యెనుముల చిరంజీవి
8985919087
8096949006
9133886993
YVR ఫామ్స్ నాటుకోళ్ళు & కౌజు పిట్టలు
హోల్‌సేల్ వ్యాపారం
ఆసిల్ నాటుకోడి పిల్లలు, కడక్‌నాథ్ గిన్నెకోడి, కౌజు పిట్టలు, టర్కి పిల్లలు అమ్మబడును.
యూనియన్ బ్యాంక్ ఎదురు, పొన్నపల్లి, చెరుకుపల్లి (మం), బాపట్ల జిల్లా.
కె.వి.పి. కాలనీ ఎదురు, లాల్‌పురం రోడ్, చుట్టుగుంట, గుంటూరు.
పవర్ గ్రిడ్ ప్రక్కన, మటన్ షాపుల దగ్గర, నున్న, విజయవాడ.
ఆర్డరుపై డోర్ డెలివరి సౌకర్యం కలదు.

ప్రజా చైతన్యమే...
# లక్ష్యం
తెలుగు దినపత్రిక


లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపథ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010
Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.
సంపుటి:1 సంచిక:294 బుధవారం 17-12-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## ప్రజల వైద్యఖర్చులు
# తగ్గేలా కార్యాచరణ

- ప్రివెంటివ్ హెల్త్ విధానాలపై ప్రత్యేక దృష్టి
- త్వరలో ప్రజల డిజిటిల్ హెల్త్ రికార్డులు
- వైద్యారోగ్య శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు
- ప్రజారోగ్యంపై గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యున్నతస్థాయి వైద్య సలహా బృందంతో సీఎం తొలి సమావేశం





2

**అమరావతి, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) :** ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన విధానాలను అవలంబిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవడంతోపాటు... నిపుణుల సలహాలను తీసుకోవాలని సీఎం సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సమీక్షించారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్ తో కలిసి వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం అమలు చేస్తోన్న సంజీవని సహా వివిధ ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మెరుగైన ప్రజారోగ్య నిర్వహణకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్యారోగ్య రంగంలోని నిపుణులతో కూడిన 10 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. యూఎన్ఎయిడ్స్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ పీటర్ పాయిట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్తి అహుజా, సైటెస్ ఛైర్ పర్సన్ రిజ్వాన్ కొయిటా, కోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ నాదముని, గేట్స్ ఫౌండేషన్ జినోమిక్స్ అండ్ ఎపిడామిలజీ డైరెక్టర్ డాక్టర్ గగన్ దీప్ కాంగ్, పబ్లిక్ హెల్త్ నిపుణురాలు మార్గరెట్ ఎలిజిబెత్, ఢిల్లీ ఎయిమ్స్ ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టాండన్ అత్యుతన్నతస్థాయి నిపుణుల సలహా బృందంలో ఉన్నారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందం సభ్యులు వర్చువల్ గా ఈ సమీక్షకు హజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్ట ద్వారా రూపొందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తాం"అని సీఎం చెప్పారు.లివైద్యారోగ్య రంగంలో టెక్నాలజీ వినియోగంలి"2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా మేం ప్రయత్నాలు చేస్తున్నాం. ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం యోగాతో పాటు నేచురోపతిని ప్రోత్సహించాల్సి ఉంది. ప్రివెంటివ్ వెల్ నెస్, డిజిటల్ ఏఐ ఎనేబుల్డ్ హెల్త్, హెల్త్ ఫైనాన్సింగ్ రిఫార్మ్స్ లాంటి కీలకమైన అంశాలపై దృష్టి పెట్టాలి. వైద్యారోగ్య రంగంలో మౌలిక సదుపాయాలు పెద్ద ఎత్తున పెరగాలి. ఏపీలో మెడ్ టెక్ పార్కు ద్వారా అధునాతన వైద్య పరికరాలను రూపొందిస్తున్నాం. వ్యాధుల బారిన పడి ఆ తర్వాత చికిత్స తీసుకోవడం కంటే..ముందుగానే నియంత్రించేలా ప్రివెంటివ్ విధానాలపై దృష్టి పెట్టాలి. ఇలా చేయగలిగితే ప్రజల వైద్య ఖర్చులు చాలా వరకు తగ్గుతాయి. దీని ద్వారా ప్రజల ఆరోగ్యం బాగుంటుంది... ఆర్థిక వెసులుబాటూ కలుగుతుంది. వైద్యారోగ్య రంగంలో మరింత వినూత్నంగా ప్రాజెక్టులు చేపట్టేందుకు అత్యున్నత స్థాయి నిపుణుల బృందం సలహాలు ఇవ్వాలని కోరుతున్నాం. ముంబైలో త్వరలో గ్లోబల్ ఏఐ కన్వెన్షన్ జరగబోతోంది...ఆ కన్వెన్షనులో వైద్యారోగ్యంలో టెక్నాలజీ వినియోగంపై ఏపీ ప్రభుత్వం రూపొందిస్తున్న విధానాలను ప్రదర్శించాలని ఆలోచన చేస్తున్నాం.

## 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఖరీఫ్ 2025- 26
# చరిత్రలోనే మైలురాయి

**రాష్ట్ర పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**విజయవాడ, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) :** ఖరీఫ్ 202526 సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా 16 డిసెంబర్ 2025 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,96,854 మంది రైతుల నుండి రూ.5,938.20 కోట్ల విలువ గల 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించటం జరిగింది. ఇది రాష్ట్ర చరిత్రలోనే చెప్పుకోదగ్గ మైలురాయిగా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఇప్పటివరకు 3,79,538 మంది రైతులకు రూ.5,682.77 కోట్ల రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. మిగిలిన రూ.255.43 కోట్ల రూపాయలు తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్‌లో రైతుల ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు.రైతులకు మద్దతు ధర (మీ్రా) అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.రైతులు తమ ధాన్యం విక్రయంలో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే, విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం: 1967 ను సంప్రదించవచ్చని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు 24 గంటల లోపు మద్దతు ధర (మీ్రా) పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా 3,500 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. దళారులను ఆశ్రయించి మద్దతు ధరకన్నా తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను
# సమర్థవంతంగా నిర్వహిస్తా

**కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు**



2

విజయవాడ, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం తనకు అప్పగించిన భాద్యతలను సమర్ధవంతంగా నిర్వహించి కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధికి పాటు పడతాననికార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. విజయవాడ రూరల్ గొల్లపూడి మైలు రాయి సెంటర్ లోని బీసీ సంక్షేమ భవన్ లో మంగళవారం కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, 15 మంది డెరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళింగ కోమటి, కళింగ వైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తమపై ఉంచిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహిస్తామని అన్నారు. ఇది ప్రభుత్వ విశ్వాసానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ సమన్వయంతో పనిచేస్తూ అనుభవజ్ఞులైన డైరెక్టర్లు సంఘ నాయకుల సూచనలను పరిగణన లోనికి తీసుకుని కార్పొరేషన్ కార్యకలాపాలను ముందుకు తీసుకు వెళతామన్నారు. ప్రభుత్వం రూపొందించే విధి విధానాలకు అనుగుణంగా సభ్యుల నిర్ణయాలను సమన్వయము చేసుకుని కార్యక్రమాలు అమలు చేస్తామని అన్నారు. ఓబిసి హోదా అంశంపై కొన్ని సాంకేతిక అడ్డంకులు ఉన్నప్పటికీ కేంద్ర స్థాయిలో కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు నిరంతర ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.

## పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తి

- 5,757 మంది కానిస్టేబుళ్లకు ఈ నెల 22 నుంచి శిక్షణ
- సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా ఎంపికైన వారితో సిఎం చంద్రబాబు సమావేశం

**అమరావతి, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) :**పోలీసు శాఖలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియను కూటమి ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో సరిపుచ్చిన కానిస్టేబుల్ పోస్టుల భర్తీ కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది. 6,100 మందిని రిక్రూట్ చేసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వగా అందులో 6,014 మంది సెలక్ట్ అయ్యారు. వీరిలో 5,757 మంది ట్రైనింగ్ కు ఎంపిక అయ్యారు. సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్ లో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. వీరందరికీ ఈ నెల నుంచి ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు శాఖలో నూతనంగా జాయిన్ అవుతున్న వారితో సమావేశం కానున్నాను. మంగళగిరి ఎపిఎస్పీ 6వ బెటాలియన్ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెండింగ్ లో ఉన్న నోటిఫికేషన్ ను పూర్తి చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టింది. కొద్ది నెలల క్రితం మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం... నేడు 6,104 పోస్టులతో పోలీసు శాఖలో ఖాళీలను భర్తీ చేసింది. నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి గత ప్రభుత్వం మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. నియామకాల దగ్గరకు వచ్చే సరికి తీవ్ర నిర్లక్ష్యం, అలసత్వం చూపించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టింది. రిక్రూట్మెంట్ పై దాఖలైన 31 రిట్ పిటిషన్లు న్యాయస్థానాల్లో చట్టబద్ధంగా సమాధానం చెప్పి సమస్యను పరిష్కరించింది. పరీక్షలు కూడా రికార్డ్ టైమ్‌లో పారదర్శకంగా నిర్వహించారు. 60 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించారు. ఇప్పటికే అభ్యర్థులు ఆయా జిల్లాల్లో నియామక పత్రాలు తీసుకున్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన వారితో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగా ఎంపికైన ఉద్యోగులు, వారి తల్లిదండ్రులు కూడా హాజరవుతారు. పోలీసు శాఖలోకి కొత్తగా వస్తున్న వారికి స్వాగతం పలికేందుకు, వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు స్వయంగా సిఎం ఈ కార్యక్రమానికి హాజరు అవుతున్నారు. ఈ నెల 22 నుంచి వారికి ట్రైనింగ్ ప్రక్రియ మొదలు కాబోతోంది.

# డిప్యూటీ సీఎంతో
## అమెరికా కాన్సులేట్ జనరల్ భేటీ





2

(అమరావతి, లక్ష్యం ప్రతినిధి) రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో యు.ఎస్. కాన్సుల్ జనరల్ శ్రీమతి లారా విలియమ్స్ మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఏపీ వక్ఫ్ బోర్డ్ ఏడాది కాలం పనితీరు దేశానికే ఆదర్శం

**-రాష్ట్రవ్యాప్తంగా 953 నోటీసులు జారీ చేసి, 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు**
**-650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు**
**-గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం**
**-డిజిటలైజేషన్ వలన అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించాం**

విజయవాడ, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) : ఏపీ వక్ఫ్ బోర్డ్ ఏడాది కాలం పనితీరు దేశానికే ఆదర్శంగా నిలిచామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 953 నోటీసులు జారీ చేసి, 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టి బోర్డు తన నిబద్ధతను చాటుకుందని అన్నారు. 650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు చేసామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ తెలిపారు. మంగళవారం విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన 17-12-2024 నుంచి 17-12-2025 వరకు వక్ఫ్ పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత

2

## ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఉచిత శిక్షణ

5

## ఆక్వా కల్చర్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రైతుల ఆదాయం పెంపే లక్ష్యం : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆక్వా రంగం కీలకమైన ఆధారంగా మారిందని, ఆక్వా కల్చర్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం కృష్ణా జిల్లా పెనమలూరులోని మత్స్య శాఖ కార్యాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన టారిఫ్ ల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు ఆక్వా రైతులపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, వాటిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటోందన్నారు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రొయ్యలకు ఉన్న నాణ్యత, విశ్వసనీయతపై విస్తృత ప్రచారం అవసరమని, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతుల పెంపు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నాణ్యతపై ప్రతి రైతు దృష్టి పెట్టాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందన్నారు. దేశ మత్స్యరంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 29 శాతం ఉందని తెలిపారు. చేపలు, రొయ్యల చెరువులకు సర్వే నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని సీఎం సూచించారని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 48 శాతం చెరువుల రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. గతంలో రైతులు చెరువుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించామని, చెరువులకు జియో ట్యాగింగ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆక్వారంగ సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఆక్వా రైతులకు రూ.800 కోట్ల విద్యుత్ రాయితీ అందించామని, దీన్ని రూ.1,200 కోట్లకు పెంచుతున్నామని, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే విద్యుత్ రాయితీ వర్తిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు

2

# ఈనెల 18 నుండి 20 వరకు
## మూడు రోజులపాటు 'స్టేట్ యూత్ ఫెస్టివల్'

లిలిఅమరావతి, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) :లి రాష్ట్ర యువజన పండగ కార్యక్రమం- 2025 (స్టేట్ యూత్ ఫెస్టివల్) నిర్వహించనున్నట్లు రాష్ట్ర యువజన సేవల శాఖ కమిషనర్ ఎస్. భరణి తెలిపారు."ఆంధ్ర యువ సంకల్ప్2కె25" పేరుతో ఈ యువజనోత్సవాలు గుంటూరు జిల్లా వడ్డేశ్వరం లోని కెఎల్ యూనివర్సిటీ వేదికగా జరుగుతాయని అన్నారు. ప్రారంభ కార్యక్రమం ఈ నెల 18వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర క్రీడలు, రవాణా మరియు యువజన సేవల శాఖ మంత్రి ఎం. రామ్ ప్రసాద రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటీ , ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని చెప్పారు.రాష్ట్రంలోని 26 జిల్లాల నుంచి సుమారు వెయ్యి మంది యువత పాల్గొని వివిధ కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతారనన్నారు.ఈ యువజనోత్సవాల్లో , ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొననున్నారని, రాష్ట్రస్థాయి యువజన పండగ కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూత్ సర్వీసెస్ కమిషనర్ ఎస్.భరణి తెలిపారు.

# సంపాదకీయం

## జెన్ జెడ్ యుద్ధ భేరీ.. ఇప్పటికే 9 దేశాలు ఖతం

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా జెన్ జెడ్ ట్రెండ్ మార్మోగుతోంది. 1995 నుంచి 2012 మధ్య జన్మించిన పిల్లలనే జనరేషన్ జెడ్ అని పిలుస్తుంటారు. ప్రస్తుతం ఎక్కడ చూసిన డిజిటల్ విప్లవం, అధునాతన స్మార్ట్ ఫోన్ లు, ఇంటర్నెట్, ఏఐ యుగంలో వీళ్లు జన్మించారు. ఈ తరంలో జన్మించినవారు అంతకుముందు తరాలవారి వ్యవహారశైలికి భిన్నంగా ఉంటున్నారు. తమపై ప్రభుత్వాలు ఆంక్షలు విధించడాన్ని జెన్ జెడ్ అసలు అంగీకరించడం లేదుబల్గేరియాలో నెలకొన్న రాజకీయ సంక్షోభం తీవ్ర స్థాయికి చేరుకుంది. ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో పెరిగిన అవినీతి ఆరోపణలు, దేశవ్యాప్త నిరసనల కారణంగా ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని మైనారిటీ ప్రభుత్వం రాజీనామా చేసింది. జెన్–జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. బల్గేరియా ప్రభుత్వం 2026 ముసాయిదా బడ్జెట్‌ను రూపొందించింది. ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ఈ బడ్జెట్‌ని రూపొందించారని యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేశారు. దీంతో ప్రభుత్వం వెంటనే ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. యువత ఆందోళనలు విరమిచలేదు. ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే.. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం అవిశ్వాస తీర్మానం చేపట్టాలని నిర్ణయించింది. అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రాకముందే.. తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు.ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంట్‌లో ఓటింగ్ జరగడానికి ముందే.. నిరసనకారుల గళాన్ని గౌరవిస్తూ రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. ముఖ్యంగా జనవరి 1న బల్గేరియా యూరోజోన్‌లో చేరేందుకు కేవలం 20 రోజులు మాత్రమే ఉన్న కీలక తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం దేశ రాజకీయాల్లో అనూహ్య మలుపుగా మారింది. బల్గేరియాలో జెన్ జెడ్ సాగించిన అవినీతి వ్యతిరేక ఆందోళనల ధాటికి ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం పతనమైంది. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా పూర్తి కాకముందే.. తమ ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు ప్రధాని గురువారం ప్రకటించారు. పార్లమెంట్‌లో ప్రతిపక్షం ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగడానికి కొద్దిసేపటి ముందే ఆయన ఈ కీలక నిర్ణయాన్ని వెల్లడించారు.బల్గేరియాలో అవినీతికి వ్యతిరేకంగా వేలాది మంది యువజనులు బుధవారం దేశవ్యాప్తంగా భారీ ఆందోళనలు నిర్వహించారు. ఈ నిరసనలకు ప్రధాన కారణం ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్. ఈ బడ్జెట్ అవినీతిని కప్పిపుచ్చేందుకు రూపొందించిందని యువతరం తీవ్రంగా మండిపడింది. ఈ ముసాయిదాపై ఆగ్రహించిన నిరసనకారులు రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం గత వారం ఈ ముసాయిదా బడ్జెట్‌ను ఉపసంహరించుకున్నప్పటికీ.. ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు ఏ మాత్రం చల్లారలేదు. యువతరం అవినీతి, పాలన లోపాలపై నిరసన కొనసాగించడంతో.. జెలియాజ్‌కోవ్ ప్రభుత్వంపై రాజకీయ ఒత్తిడి తీవ్రమైందిప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపక్షం ప్రవేశ పెట్టడం, దేశవ్యాప్త నిరసనలతో ప్రజాగ్రహం పెరగడంతో ప్రధాని రాసెన్ జెలియాజ్‌కోవ్.. అధికార పార్టీ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సమావేశం అనంతరం ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం రాజీనామా చేయడమే సరైన నిర్ణయమని ప్రకటిస్తూ.. గురువారం తన రాజీనామాను సమర్పించారు. ఈ పరిణామం బల్గేరియా రాజకీయాల్లో అస్థిరతకు దారి తీసింది. పూర్తిస్థాయి ప్రజాదరణ ఉన్న ప్రభుత్వం ఏడాది కూడా పూర్తి చేయకుండానే కూలిపోవడంతో.. దేశంలో ఆకస్మిక ఎన్నికలు అనివార్యం కానున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.2020లో బొయికో బోరిస్సోవ్ ప్రభుత్వాన్ని అవినీతి వ్యతిరేక నిరసనలు కూల్చినప్పటి నుంచి దేశంలో ఏడు ఎన్నికలు జరిగాయి. ఈసారి రాజీనామా చేయకముందు కూడా జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం ఐదు అవిశ్వాస తీర్మానాలను ఎదుర్కొని గట్టెక్కింది. రాజీనామా తర్వాత కూడా మంత్రులు కొత్త మంత్రివర్గం ఎన్నికయ్యే వరకు తమ పాత్రలను కొనసాగిస్తారని ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది.జెన్ జెడ్ ఆందోళనలు బంగ్లాదేశ్ లోనూ చెలరేగాయి. అక్కడ కూడా ప్రభుత్వం కుప్పకూలింది. తాజాగా యువత చేతిలో నేపాల్ బలైంది. ఇప్పుడు పెరూ దేశం కూడా జెన్ జెడ్ ఆందోళనల ధాటికి అట్టుడుకిపోతుంది. ఈ సంవత్సరంలో మొత్తం 8 దేశాల్లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది. ఇండోనేషియాలో మొదలుపెట్టి ఇప్పుడు పెరూ వరకు వచ్చింది. సెప్టెంబర్ 27 న పెరూ రాజధాని లిమాలో వేలాదిమంది యువత రోడ్లపైకి వచ్చి ఆ దేశ అధ్యక్షుడు దినా బోలువార్టే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య ఉద్రిక్తమైన పరిస్థితులు నెలకున్నాయి. పోలీసులు టియర్ గ్యాస్ ను ప్రయోగించారు. లాఠీఛార్జ్ చేశారు. అయితే పోలీసులపై నిరసనకారులు రాళ్లు రువ్వారు. పెన్షన్ సిస్టమ్ లో పలు మార్పులు చేసినందుకు ఈ ఆందోళనలు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ ఏడాది మొదట్లో ఇండోనేషియాలో ఆ తర్వాత నెథర్లాండ్స్ లో జెన్ జెడ్ ఆందోళనలు చేపట్టింది.

## ఏపీ వక్ఫ్ బోర్డ్ ఏడాది కాలం పనితీరు దేశానికే ఆదర్శం

(మొదటిపేజీ తరువాయి )



వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. అలాగే, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు చేయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో తొలిసారిగా ఈ–టెండరింగ్ విధానం అమలు చేసి, హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూర్చామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మౌజాన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్–ఎ–హునర్ వంటి నూతన పథకాలు ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్ భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయ్యిందని స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు పరిపాలనలో ఇకపై ఎలాంటి అక్రమాలకు తావు లేదని, వక్ఫ్ ఆస్తుల రక్షణ, అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టంగా చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి, మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో వక్ఫ్ బోర్డును మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.వక్ఫ్ ఆస్తులు దేవునికి అంకితం చేసిన పవిత్ర ఆస్తులని, వాటి ఆదాయంతోనే పేదల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆరోగ్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే పూర్వీకులు ఈ వ్యవస్థను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం వక్ఫ్ బోర్డు నిర్వహణ మొత్తం 7% ఆదాయంతోనే సాగుతోందని, ఈ మొత్తం జీతాలు, పరిపాలనా ఖర్చులకే సరిపోతుందని తెలిపారు. మిగిలిన 93% ఆదాయాన్ని స్థానిక కమిటీలు, ముత్తావలీలు సమాజ సంక్షేమానికి వినియోగించాల్సిన బాధ్యత తీసుకోవాల్సి ఉందన్నారు. సరైన లీజులు, రీ–అగ్రిమెంట్లు లేకపోవడం వల్ల వక్ఫ్ ఆస్తులు అన్యాకాంతం కావడానికి ప్రధాన కారణమని, అందుకే వ్యవసాయ భూములు, కమర్షియల్ షాపులు అన్నింటికీ సరైన లీజ్ ఒప్పందాలు తప్పనిసరి చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చామని ఆయన వివరించారు. ఐదు లక్షల రూపాయలకు పైగా ఆదాయం ఉన్న వక్ఫ్ సంస్థలకు తప్పనిసరిగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నియామకం చేస్తున్నామని తెలిపారు. వక్ఫ్ ఆస్తులు దేవుని ఆస్తులని, వాటి నిర్వహణలో క్రమశిక్షణ, నిజాయితీ అవసరమని, అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు

# ప్రజల వైద్యఖర్చులు తగ్గేలా కార్యాచరణ



(మొదటిపేజీ తరువాయి )

దీనికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేయాలని నిపుణుల బృందాన్ని కోరుతున్నా. ప్రజల ఆరోగ్య డేటాను విశ్లేషించి ముందస్తుగానే తగిన నియంత్రణా చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. విధానాల రూపకల్పన ఒక్కటే సమస్యలకు పరిష్కారం కాదు. అది క్షేత్ర స్థాయిలో సమర్థంగా అమలు అయినపుడే అది విజయవంతం అవుతుంది. ఏడాదిలోగా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సిద్ధం చేస్తాం. స్క్రీనింగ్ లో టాప్ 10లో ఉన్న రోగాలను గుర్తించి విశ్లేషించేందుకు ప్రయత్నిస్తాం. ఇటీవల గిరిజన ప్రాంతాల విద్యార్థుల వ్యక్తిగత శుభ్రతను నేర్పేలా ఓ చిన్న కార్యక్రమం చేపట్టాం. వివిధ అంశాలకు ఆంధ్రప్రదేశ్ ఓ స్టార్టప్ ఏరియాగా ఉంటుంది. హెల్తీ,వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. నిపుణుల బృందం విలువైన సలహాలను ఏపీలో అమలు చేస్తాం."అని ముఖ్యమంత్రి అన్నారు.లిప్రజారోగ్య సంరక్షణకు నిపుణుల బృందం సూచనలులిఈ సందర్భంగా నిపుణుల సలహా బృందంతో ముఖ్యమంత్రి మాట్లాడారు. అలాగే ప్రజారోగ్యంలో వారి నుంచి సలహాలను కోరారు. ఈ నిపుణుల బృందం ప్రజారోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ సూచనలిచ్చింది. ప్రజారోగ్య పరిరక్షణ, ముందస్తు జాగ్రత్తలపై విలువైన సిఫార్సులు చేశారు. వైద్యారోగ్య రంగంలో నర్సులు, వైద్యులు అందుబాటులో ఉండడం ఎంత అవసరమో... పౌష్టిక ఆహారం అనేది ముఖ్యమని ప్రపంచ ఆరోగ్యసంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్యా స్వామినాధన్ అన్నారు. వాయు, జల, భూ కాలుష్యాల ద్వారా



ప్రజారోగ్యం ఇబ్బందుల్లో పడుతోందని చెప్పారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేలా ప్రజల్ని చైతన్యం చేయాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజారోగ్యాన్ని కేవలం మెడికల్ అంశంగానే చూడకూడదని యూఎన్ఎయిడ్స్ డైరెక్టర్ పీటర్ పాయిట్ స్పష్టం చేశారు. ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు. రూట్ కాజ్ అనాలసిస్ చేస్తే ముందుగానే రోగాల బారిన పడకుండా నియంత్రణా చర్యలు చేపట్టవచ్చని విశ్రాంత ఐఏఎస్ ఆర్తీ అహుజా అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా యువతలో డయాలసిస్ పేషెంట్లు పెరుగుతున్నారని... దీనికి కాలుష్యమే ప్రధాన కారణమన్నారు. ఏఐ, డిజిటల్ హెల్త్ ద్వారా వైద్య సేవలు మెరుగ్గా అందుతున్నాయని సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ వైవై టియో చెప్పారు. ఈ మేరకు ప్రాధాన్యతలను విశ్లేషించుకుని ప్రజారోగ్యంలో సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. హెపటైటిస్ టీకాను సమర్థంగా వినియోగించుకున్న రాష్ట్రంగా ఏపీ ఉందని మార్గరెట్ ఎలిజబెత్ వెల్లడించారు. హెల్త్ ఇంటెలిజెన్స్ ద్వారా ప్రజారోగ్యంపై మెరుగైన విధానాల్ని తీసుకువచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. డిజిటల్, ఏఐ ఎనెబుల్డ్ సేవలు వైద్యారోగ్యంలో ఇప్పుడు ముఖ్యమైన అంశాలుగా మారాయని శ్రీకాంత్ నాదముని అన్నారు. ఏఐ డాక్టర్ ద్వారా ప్రాథమికంగా రోగి సందేహాలు తొలగించవచ్చని చెప్పారు. సెంటర్ ఫర్ డిజిటల్ హెల్త్ కేర్ కేంద్రంగా ఏపీ తయారవుతోందని డాక్టర్ రిజ్వాన్ వెల్లడించారు. వైద్య విద్యార్థులు, నర్సుల లాంటి వారికి డిజిటల్ హెల్త్ కేర్ లో శిక్షణ అందించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ, రిస్క్ ఫ్యాక్టర్ ఎంత ఉందన్నది ప్రాథమికంగా గుర్తించాల్సి ఉంటుందని డాక్టర్ నిఖిల్ టాండన్ చెప్పారు. అన్ని వ్యాధులకు ఒకే రకమైన విధానాలను అనుసరించలేమని...ఈ మేరకు క్లినికల్ మేనేజ్మెంట్ అసెస్మెంట్ ద్వారా వేర్వేరు రకాలుగా వైద్యారోగ్య శాఖ చర్యలు చేపట్టాలని సూచించారు. హెల్త్ ఎడ్యుకేషన్ నుంచే హెల్త్ కేర్ సాధ్యం అవుతుందని డాక్టర్ నాగేశ్వర రెడ్డి అభిప్రాయపడ్డారు. ఫిట్ నెస్, హైజీన్ లాంటివి విద్యార్థుల దశ నుంచే ఈ తరహా హెల్త్ ఎడ్యుకేషన్ ను అమలు చేయాల్సి ఉంటుందని సూచించారు. లిప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ ముందుకులిరాష్ట్రంలో గ్లోబల్ స్థాయి ప్రమాణాలతో వైద్యారోగ్య నిపుణులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ పనిచేస్తోందని .. ఆ సంస్థ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ అన్నారు. ప్రజారోగ్య పర్యవేక్షణ కోసం ఓ హెల్త్ సెక్రటేరియట్ ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించేలా కార్యాచరణ రూపొందిస్తామని ఆమె స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు అవసరమైన సూచనల్ని నిపుణుల బృందం చేసిందని ..వారి సిఫార్సులు హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఉపకరిస్తాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నిపుణుల సలహాలను మరింత లోతుగా చర్చించి వాటిని ఏపీలో అమలు చేస్తామని సత్యకుమార్ అన్నారు. సీఎం చంద్రబాబు తరచూ ప్రజారోగ్యం రంగాన్ని ఎలా పటిష్ట పరచాలన్న అంశాలపైనే ఆలోచన చేస్తారని మంత్రి వివరించారు. ఇకపై ఏడాదిలో రెండుసార్లు నిపుణుల బృందంతో భేటీ అవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. నిపుణులు ఇచ్చిన సలహాలను.. సూచనలను క్రోడీకరించి యాక్షన్ ప్లాన్ తయారు చేసే బాధ్యతను గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ కు ముఖ్యమంత్రి అప్పగించారు.

# డిప్యూటీ సీఎంతో అమెరికా కాన్సులేట్ జనరల్ భేటీ







(మొదటిపేజీ తరువాయి )మంగళవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో యు.ఎస్. ఎంబసీకి చెందిన మెరెడిత్ మెట్జలర్, యు.ఎస్ పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ అబ్దుల్ రెహ్మాన్ హబీబ్, పొలిటికల్ స్పెషలిస్ట్ శ్రీమాలి కారి, ఎకనమిక్ స్పెషలిస్ట్ శిబా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తా

(మొదటిపేజీ తరువాయి )

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి వేగంగా నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నదన్నారు. ముఖ్యంగా యువత రైతులు మహిళలు కార్మికులు వ్యాపార వర్గాల దృష్టిలో పెట్టుకుని అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అయన అన్నారు. సంక్షోభాలను అవకాశాలుగా మలుచుకునే దృక్పథంతో నాయకులు ముందుకు సాగాలని చైర్మన్ ఆకాంక్షించారు.పేద, బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెం నాయుడు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి కె. అచ్చెం నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక పాత్ర పోషిస్తూ ఉన్నదన్నారు. ముఖ్యంగా 1982 లో దిగంగత స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించిన సామాజిక న్యాయ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తూ నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు బలహీన వర్గాలకు సామజిక ఆర్థిక రాజకీయ అవకాశాలు కల్పించారని అన్నారు. 2014 లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కళింగ కోమటి – కళింగ వైశ్య సమాజాన్ని బలహీన వర్గాల జాబితాలో చేర్చడం ద్వారా న్యాయం జరిగిందని స్పష్టం చేశారు. 2014 -2019 తమ ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాల కోసం అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. గత ప్రభుత్వ కాలంలో కేవలం కార్పొరేషన్లు ఏర్పాటు వరకే పరిమితం అయి వాటికి అవసరమైన ఆర్థిక సహాయం అందించలేదన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం ప్రతీ కార్పొరేషన్ కు జనాభా దామాషా ప్రకారం విధులు కేటాయించే దిశగా స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. తద్వారా ప్రతీ వర్గానికి సమాన అవకాశాలు కల్పించాపడతాయన్నారు. కార్పొరేషన్ ద్వారా విద్య ఉపాధి నైపుణ్యాభివృద్ధి స్వయం ఉపాధి రంగాల్లో సమాజాభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించాలని చైర్మన్ డైరెక్టర్ లను మంత్రి కోరారు. ప్రభుత్వం తరపున తమ పూర్తి సహకారం అందిస్తామని మంత్రి అచ్చెం నాయుడు హామీ ఇచ్చారు.









బడుగు బలహీన వర్గాల అభివృద్ధే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవిత అన్నారు. వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి స్వర్గీయ ఎన్టీ రామారావు వేసిన పునాదులే నేటికీ దిశానిర్దేశమని, అదే సంప్రదాయాన్ని నేటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ ఆయా వర్గాలకు కీలక పదవులు, బాధ్యతలు అప్పగిస్తున్నారని మంత్రి అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్‌లో ఎనిమిది మంది బీసీ మంత్రులు ఉండటం గర్వకారణమని ఆమె తెలిపారు. బీసీలకు న్యాయం జరిగేలా గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌గా విస్తృత చర్చలు నిర్వహించి, కొత్త పథకాలు రూపొందిస్తున్నామని, కార్పొరేషన్ నిధులు జనాభా దామాషా ప్రకారం కేటాయించాలనే నిర్ణయం తీసుకున్నామని వెల్లడించారు. గతంలో కార్పొరేషన్లు ఉన్నప్పటికీ సరైన ఆర్థిక మద్దతు లేకపోవడం వల్ల ఆశించిన ఫలితాలు రాలేదని, ప్రస్తుతం ఆ లోటును సరిదిద్దుతున్నామని చెప్పారు. అభివృద్ధి చేసినా చెప్పుకోలేకపోతున్నామని అభివృద్ధి చేయని వారు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని మంత్రి అన్నారు. తమ హయాంలో అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని, ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్ మాట్లాడుతూ ఆర్య వైశ్య కళింగ వైశ్యల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పని చేస్తున్నదన్నారు. ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా తనకూ, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా బోయిన గోవిందరాజులుకు బాధ్యతలు అప్పగించడాన్ని ఆయా వర్గాలపై ప్రభుత్వ నమ్మకానికి నిదర్శనంగా అభివర్ణించారు. అన్నదమ్ముల్లా కలిసి పనిచేసి కార్పొరేషన్ లను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చైర్మన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తొలుత ఆర్య వైశ్య కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా గోవింద రాజులు 15 మంది డైరెక్టర్లు అయిన బి. శ్రీకాంత్, డోకి రాజేష్, జామి వెంకట రావు, వారణాసి మల్లేశ్వర రావు, పొట్నూరు అప్పారావు, పొట్నూరు కృష్ణమూర్తి, పొట్నూరు రమేష్, తూమల రమేష్, రవిశంకర్ గుప్త, సుంకరి సాయి రమేష్, తంగుడు సంతోష్ కుమార్, కోరాడ శ్రీనివాసరావు, ఎస్. మధుబాబు, వారణాసి శివ కుమార్, వి. సంతోష్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, సంఘ నాయకులు, రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్యమే... లక్ష్యం తెలుగు దినపత్రిక

బుధవారం 17-12-2025

# పార్లమెంట్ స్థాయి సంఘ నివేదికను వక్రీకరించడం తగదు




**గుంటూరు డిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

వైద్య విద్యపై ఇటీవల పార్లమెంట్ స్థాయి సంఘం ఇచ్చిన నివేదికకు వక్ర భాష్యాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం సబబు కాదని ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ తెలిపింది. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీసమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ రాష్ట్ర కన్వీనర్ డా॥ ఆలా వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు కె.ఎస్.లక్ష్మణరావు,వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మీడియాతో మాట్లాడారు. డా॥ ఆలా వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ పార్లమెంట్ స్థాయి సంఘ నివేదికలో పీపీపీ పద్ధతిలో కొత్త మెడికల్ కళాశాలలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలని పేర్కొంటే ఇందుకు విరుద్ధంగా నేటి ప్రభుత్వం ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాలలకు సంబంధించిన దాదాపు 600 ఎకరాల అత్యంత విలువైన భూములు, లక్షలాది చదరపు అడుగుల నిర్మాణాలు, రెండు సంవత్సరాల పాటు ప్రైవేట్ యాజమాన్యం నియమించిన వైద్యులు, ఇతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వమే జీతభత్యాలను చెల్లిస్తామని ప్రకటించడం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు పంచిపెట్టడమే నని విమర్శించారు. విద్యార్థులపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని పార్లమెంటరీ స్థాయి సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించగా, మన ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పీపీపీ లో అమలు కాబోతున్న వైద్య కళాశాలపై యాజమాన్య హక్కు రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని పేర్కొన్నారు గాని, ఆయా మెడికల్ కళాశాలల్లో సిబ్బంది నియమకాలపై, రిజర్వేషన్ల అమలుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర కో కన్వీనర్, శాసన మండలి మాజీ సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు ప్రసంగిస్తూ పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్వహణను ప్రజలు పెద్ద ఎత్తున వ్యతిరేకిస్తున్నారని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించి కూటమి ప్రభుత్వం వెంటనే 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరారు. రాష్ట్ర కో కన్వీనర్ జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ పీపీపీ విధానాన్ని వ్యతిరేకించే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులందరినీ కలుపుకొని ఐక్యంగా ఉద్యమించాలని, జనవరి 9న విజయవాడలో ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించాలని, డిసెంబర్ 22న ఆధోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను సందర్శించి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాలని, డిసెంబర్ 18న భారత కమ్యూనిస్ట్ పార్టీ పీపీపీ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లోభాగస్వామ్యమౌతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

# విద్యార్థినికి డ్రగ్స్ అలవాటు చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి





**గుంటూరు డిసెంబర్ 16 (లక్ష్యంన్యూస్)**

ఇంస్టాగ్రామ్ లో ప్రేమ పేరుతో విద్యార్థిని కి డ్రగ్స్ అలవాటు చేసి, అసభ్యకర విడియోలు తీసి బెదిరింపు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఎస్ఎఫ్ఐ గుంటూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.పవన్ కుమార్, షేక్ సమీర్ డిమాండ్ చేశారు. బ్రాడీపేట ఎస్ ఎఫ్ ఐ కార్యాలయంలోఈ సందర్భంగా మాట్లాడారు. గుంటూరు నగరంకు చెందిన 17 సంవత్సరాల ఇంటర్ విద్యార్థినికి డ్రగ్స్ బలవంతంగా ఎడిట్ చేసిన ఇద్దరు యువకులు ప్రధాన నిందితుడిగా ఎబివిపి సంఘానికి నాయకుడిగా వార్తలు వస్తున్నాయని అన్నారు. ఇన్స్టాగ్రామ్ లో పరిచయమయ్యి ప్రేమ ముసుగులో నమ్మించి విద్యార్థినికి డ్రగ్స్ బానిసగా మార్చారు. ఇది అత్యంత దారుణమని, చివరికి గదికి పిలిపించుకొని అసభ్యంగా ప్రవర్తించే దృశ్యాలను తన స్నేహితుడి ద్వారా వీడియో మరియు ఫోటోలు తీయించి బెదిరింపులకు పాల్పడడం యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల ప్రమాదానికి నిదర్శనం అన్నారు. విద్యాలయాల్లో యూనివర్సిటీలలో గంజాయి డ్రగ్స్ ప్రభావం రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న సంఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం డ్రగ్స్ లేని రాష్ట్రంగా చేస్తామని డ్రగ్స్ అంతం చేయడంలో పూర్తి విఫలం అయింది. ఇప్పటికైనా ప్రభుత్వం గంజాయి మాదిగ ద్రవ్యాలు డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని, ఎవరైతే డ్రగ్స్ బాధితులు ఉన్నారో వాళ్లకి ప్రత్యామ్నాయంగా ప్రీ హ్యాబిటేషన్ సెంటర్లు లో పెట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే విద్యార్థికి న్యాయం చేయాలని, డ్రగ్స్ గురిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# 44వ అఖిలభారత మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్ట్ సమావేశం



**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 16**

ఉత్తర ప్రదేశ్ గోరఖ్పూర్ లోని మహాయోగి గౌరఖ్నాద్ యూనివర్సిటీ ఆఫ్ గోరఖ్పూర్ (యమ్ జియుజీ) నందు డిసెంబర్ 20,21 తేదీలలో జరిగే 44 వ అఖిల భారత మెడికల్ లేభ్ టెక్నాలజిస్ట్ ల సర్వసభ్య సమావేశం సైంటిఫిక్ సెమినార్ లకు వేదిక కానుంది మెడికల్ ల్యాబ్ టెక్నాలజిస్టసంఘం అధ్యక్షులు యమ్ యమ్ దాస్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి దేవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు యోగి ఆధిత్యనాధ్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. రెండు రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుండి సుమారు 1500 నుండి 2000 మంది ప్రతినిధులు హాజరయ్యే అవకాశం వుంది. ఇక మన రాష్ట్రం నుండి 50 మంది వరకూ హాజరు కానున్నారు. ఈ సమావేశంలో దేశంలో వున్న మెడికల్ లేభ్ టెక్నాలజిస్టులు అందరికీ ఒకే విధమైన విద్యార్హత, శిక్షణా కాలం, జీత భత్యాలు వుండాలని, మెడికల్, ఫార్మసీ, నర్సింగ్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మాదిరిగా మెడికల్ లేభ్ టెక్నాలజిస్ట్ ల కౌన్సిల్ ఏర్పాటు చేయాలనీ అలాగే అన్ని అర్హతలు వున్న మెడికల్ లేభ్ టెక్నాలజిస్ట్ లకు మాత్రమే రిపోర్ట్ లు యిచ్చే అధికారం వుండాలనే అంశాలపై ప్రధానంగా చర్చించనున్నారు. వ్యాధి నిర్ధారణలో అనుసరించే నూతన పద్ధతులు, దేశ వ్యాప్తంగా లేభ్ టెక్నాలజిస్ట్ ల సమస్యలపై చర్చించి పలు తీర్మానాలు చేయనున్నారు. ఇక సైంటిఫిక్ సెమినార్కు ఢిల్లీ, ముంబై, వారణాసి, చండీగఢ్ మరియు ఇతర ప్రాంతాల నుండి ప్రముఖ వైద్య నిపుణులు హాజరు కానున్నారు. అలాగే ఈ సెమినార్ కు హాజారు కావాలన్నా, జీవిత సభ్యత్వం తీసుకోవాలన్నా ఏఎంఎంఎల్టిఏ రాష్ట్ర కార్యదర్శి కె వి వెంకటేశ్వరరావు నీ సంప్రదించాలని కోరారు.

# ఇంటి స్థలాలు ప్రభుత్వం ఇస్తుందా..! ఆర్సిపి ఇవ్వాలా...?

- ఎరుపెక్కిన కార్పొరేషన్.
- వేలాదిగా తరలివచ్చిన జనం.
- ప్రభుత్వాలు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే భూ పోరాటాలు చేస్తాం.
- ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి.





**కడప బ్యూరో డిసెంబర్,16 (లక్ష్యం):**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వడంలో కాలయాపన చేస్తుందని, ప్రభుత్వాలు సకాలంలో స్పందించి పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వకపోతే రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించి తామే పేదలకు ఇంటి స్థలాలు పంచుతామని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయం నందు ఆర్.సి.పి ఆధ్వర్యంలో వేలాది మందితో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న పేద ప్రజలకు ఎవరికి జానెడు జాగా ఇవ్వలేదని, కొత్త రేషన్ కార్డులు పంచలేదని, భర్తలు చనిపోయిన వారికి పింఛన్లు ఇవ్వడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, స్థానిక సమస్యల పరిష్కారం మాటే మరిచారని, ఆ కారణం చేతనే వేలాదిమంది కార్పొరేషన్ చుట్టుముట్టారని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు. ఉన్న వారికే సరైన వసతులను కల్పించలేని పాలకులు పిల్లల్ని కనమని ప్రోత్సహించడం వల్ల ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కేంద్రం వద్ద నుండి అధిక జనాభా కలిగిన రాష్ట్రం అని చెప్పుకొని నిధులు తెచ్చుకోవడానికి,మీ నాయకులు బొక్కడానికి ఉపయోగపడతాయే కానీ! ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని అయన తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇంకా ప్రారంభ రోజులుగానే చూస్తున్నారని రెండు సంవత్సరాలు కావస్తున్న ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎంతో వెనకబడి ఉన్నారని ఆ కారణం చేతనే వేలాది మంది రోడ్ల మీదకి చేరుతున్నారని ఇది ప్రారంభం మాత్రమేనని ఇంకా నిద్రమత్తులోనే ఉంటే ఇలాంటి కార్యక్రమాలు రోజు చూడాల్సి ఉంటుందని సూచించారు.

# పబ్లిక్ ప్రాంతాల్లో అనుమతులు లేని బ్యానర్లు, ఫ్లెక్సీలు పెడితే పోలీస్ కేసు తథ్యం



**గుంటూరుడిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

నగరంలో ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్ప్లే డివైసెస్ రూల్స్ – 2025 మేరకు ఫ్లెక్సీ బ్యానర్లు ప్రింటింగ్ యజమానులు నిబందనలు పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో ఫ్లెక్సీ ప్రింటర్స్ తో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల గోడలపై, పబ్లిక్ ప్రాంతాల్లో పోస్టర్స్ అంటించడం, బ్యానర్లు నిషేధమని, ఏమైనా బ్యానర్లు ఏర్పాటు చేసుకోవాలంటే జిఎంసికి నిర్దేశిత చలాన చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రింటింగ్ ప్రెస్ వారు ముద్రించే బ్యానర్లలపై తప్పనిసరిగా ప్రింటర్, ప్రింటింగ్ ప్రెస్, ముద్రించిన కాపీలు, అనుమతి కాపీని తప్పనిసరిగా ముద్రించాలన్నారు. నిబందనలు పాటిస్తూ జిఎంసికి సహకరించే వారికి ప్రతి 6 నెలలకు గుర్తించి ప్రత్యేక ఇన్సెంటివ్ అందిస్తామన్నారు. నిబందనలు ఉల్లంఘన చేస్తే చట్టపరంగా భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తామన్నారు. నిబందనల ఉత్తర్వులను ప్రతి ప్రింటర్ కి అందిస్తామన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ స్థలాల్లో విచ్చలవిడిగా పోస్టర్స్ అంటిస్తున్నారని, ఇక నుండి వారిపై చర్యలు తీసుకోవడానికి స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, అటువంటి వారిపై పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కనుక నగర సుందరీకరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస, సిటి ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసిపీలు, ఫ్లెక్సీ ప్రింటర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బేసినేనిపల్లి లో విజయవంతంగా మెడికల్ క్యాంప్.





**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట, డిసెంబర్ 16, లక్ష్యం న్యూస్ :**

"కేర్ వాలంటరీ ఆర్గనైజేషన్" ఆధ్వర్యంలో, బేసినేనిపల్లి గ్రామంలో ,పల్నాడు లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఇంచుమించు 130 మందికి పైగ వెనుకబడిన ప్రాంతంలో పేదలకు ఉచిత వైద్య పరీక్షలు చేసి, అందరికీ మందులు పంపిణీ చేయటం జరిగింది. కేర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఎం. వర్మ నిరీక్షణ పర్యవేక్షించారు. వైద్య శిబిరంలో 6 మంది వైద్యులు ఆర్థోపెడిక్,డయాబెటిక్, సీజనల్ ఇన్ఫెక్షన్స్ దగ్గు,జలుబు, జ్వరము మరియు డెంటల్ విభాగం (పంటి సంబంధిత వ్యాధులు) ఫిజియోథెరపీ వైద్యం (కండరాల నొప్పులు, జాయింట్ పెయిన్స్) విభాగాలకు సంబంధించిన వైద్యం అందించారు. ప్రత్యేకంగా ఎల్.వి ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యం వారు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కొన్ని 3 రోజులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో డా.ఆశిష్ బాబు, ,డా.రేష్మా సుగుణాకర్ ,డా.మోజెస్ సుగుణాకర్ ,డా.అశోక్ ,సువర్ణ రాజేశ్వరి వైద్య సేవలు అందించారు. అందరి సహకారం వల్ల కేర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం విజయవంతంగా జరిగింది.

# 69వ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు మాచర్ల విద్యార్థి ఎంపిక



**మాచర్ల, డిసెంబర్ 16: లక్ష్యం న్యూస్**

మాచర్ల పట్టణానికి చెందిన సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థి మత్తే భూపేంద్ర కుమార్ 69 వ జాతీయస్థాయి అండర్–17 సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికై జిల్లా, పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు. ఈ నెల 12, 13, 14 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణం సమీపంలోని వీరవాసరం గ్రామంలో అండర్–17 సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలు ముగిసిన అనంతరం జరిగిన జాతీయస్థాయి సెలక్షన్ల లో భూపేంద్రకుమార్ ప్రతిభ కనబరిచి జాతీయ జట్టుకు ఎంపికైనట్లు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత తెలిపారు. 69వ జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని రాయపూర్ పట్టణంలో జనవరి నెలలో జరగనున్నాయి. ఈ పోటీల్లో మాచర్ల సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి మత్తే భూపేంద్ర కుమార్ రాష్ట్రాన్ని ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపాల్ సిస్టర్ తుమ్మ సుజాత పూల బొకేతో విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఆమె మాట్లాడుతూ క్రీడలు జీవితంలో అంతర్భాగమని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి జాతీయస్థాయిలో విజయాలు సాధించి రాష్ట్రం, జిల్లా, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన భూపేంద్ర కుమారు ను రాష్ట్ర సాఫ్ట్‌బాల్ ఆర్గనైజర్ సెక్రటరీ పి. నరసింహారెడ్డి, గుంటూరు జిల్లా సాఫ్ట్‌బాల్ సెక్రటరీ పి. సామంత రెడ్డి, జిల్లా సాఫ్ట్‌బాల్ ప్రెసిడెంట్ వంశీకృష్ణ రెడ్డి, ట్రెజరర్ జనార్ధన్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ శ్వేత, పీఈటీ కుమార్, సంతోష్, వెంకట్, శౌరి రాజు, వీనేష్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, ప్రతాప్, మధురవాణి, అనూష, వర్షిని కుమారి, శ్రీదేవి, సబితా, మెర్సీ రోజ్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విశాఖలో మంత్రి నారా లోకేష్ 78వ రోజు ప్రజాదర్బార్

## ప్రజలను కలిసి అర్జీలు స్వీకరణ





**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 16**

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉదయం 78వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న వారి నుంచి అర్జీలు స్వీకరించారు. విశాఖపట్నం కంచరపాలెంలోని ఓల్డ్ ఐటీఐలో ట్రైనింగ్ ఆఫీసర్ గా పనిచేసి పదవీ విరమణ పొందిన తనకు రిటైర్ మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన అందజేసేలా చర్యలు తీసుకోవాలని లంకిరెడ్డి సతీశ్వరరెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం గుత్తెనదీవిలో తన 20 సెంట్ల భూమిని ఆక్రమించడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని గాలి దుర్గమ్మ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కృష్ణంపాలెం గ్రామ భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని బాధితులు మంత్రి లోకేష్ ను కలిసి విన్నవించారు. 2008లో వీసీఐసీ ఫేజ్–1లో భాగంగా పరిశ్రమల అభివృద్ధి కోసం ఏపీఐఐసీ భూసేకరణ చేసి ఏళ్లు గడుస్తున్నప్పటికీ పునరావాసం కల్పించలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో విశాఖ ఏపీహెచ్ బీ లే అవుట్ లోని తమ 70వ నెంబర్ ఫ్లాట్ ను ఆక్రమించారని, విచారించి న్యాయం చేయాలని ఎస్.వెంకట లావణ్య కోరారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# డమ్మీలం కాదు డైనమెట్లం

## -అంబటి, మోదుగుల కు ఎమ్మెల్యే మాధవి కౌంటర్

గుంటూరు డిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్) .గుంటూరు ఎమ్మెల్యేలు డమ్మీలు అంటూ మాజీ మంత్రి ,వైసిపి నేత అంబటి రాంబాబు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి చేసినవిమర్శనాత్మక వ్యాఖ్యలపై ఎమ్మెల్యే మాధవి మండిపడ్డారు.తాము డమ్మీలంటూ వారు చేసిన హేళన వ్యాఖ్యలపై మాధవి కౌంటర్ ఇచ్చారు. తాము డమ్మీలు కాదని, వారి గుండెల్లో దూసుకు వెళ్లే డైనమెట్లమని హెచ్చరించారు. శంకర్ విలాస్ బ్రిడ్జి కి, ఫ్లై ఓవర్ కి తేడా తెలియని వ్యక్తి అంబటి అని ఆమె అవహేళన చేశారు. అన్ని వర్గాల సలహా సూచనలు, సాధ్యాసాధ్యాలు పరిశీలించిన తర్వాతే శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణానికి కేంద్రమంత్రి పెమ్మసాని కృషితో శ్రీకారం చుట్టామన్నారు. అయితే విశాల బ్రిడ్జికి తాము గట్టిగా మాట్లాడలేదని ,డమ్మీలుగా నిలిచామని అంబటి పేర్కొనడం ఆయన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు.ఐదేళ్ల వైసిపి హాయంలో ఎమ్మెల్యేగా మంత్రిగా బ్రిడ్జి మీదగా తిరిగి ఏం వరగపెట్టారని ప్రశ్నించారు ఎక్కడోరేపల్లె, సత్తెనపల్లి నుంచి గుంటూరుకు ఫుట్బాల్ లా వచ్చిన ఆయన, నోటికొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని మాధవి హెచ్చరించారు. అలాగే వేణుగోపాల్ రెడ్డి కూడాఎంపీ, ఎమ్మెల్యేగా పదేళ్లు స్థానిక ప్రజాప్రతినిధిగా ఉండి, ఏం వరగపెట్టారని ఆమె ప్రశ్నించారు.అప్పుడు గుర్తుకురాని శంకర్ విలాస్ బ్రిడ్జి ఇప్పుడెందుకు వచ్చిందో ప్రజలంతా నవ్వుకుంటున్నారన్నారు. వారి హాయంలో రద్దీగా బ్రిడ్జి ఉన్నప్పుడు నిర్మాణానికి ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. నేడు గుంటూరు ప్రజల ట్రాఫిక్ కష్టాలను, ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి నిర్మాణానికికేంద్ర మంత్రి పెమ్మసాని కృషితో తామంతా



శ్రీకారం చుట్టామన్నారు. అయితేబ్రిడ్జి స్థానంలో, విశాల బ్రిడ్జి నిర్మాణానికి తాము చర్యలు తీసుకోవడం లేదని అంబటి, మోదుగుల పేర్కొనడంతగదన్నారు. రాజధాని అమరావతి కి ఈన్నర్ రింగ్ రోడ్ బ్రిడ్జి తో పాటు,చుట్టూ విస్తృతంగా ఫ్లై ఓవర్ల,బ్రిడ్జిల కనెక్ట్ ఏర్పడడంతో శంకర విలాస్ బ్రిడ్జిని విశాలంగా నిర్మించాల్సిన అవసరంతగ్గిందనే విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ముఖ్యంగాశంకర్ విలాస్ ఫ్లైఓవర్ నిర్మాణం భారీగా చేపడితే ,దుకాణాదారులు, వీధి వ్యాపారాలు చేసుకునే వారిని ఖాళీ చేయించి వందలమంది ఉపాధి తీయించిన ఉసురు తమకు,కూటమి ప్రభుత్వానికి వస్తుందన్నారు. ఇప్పటికేబ్రిడ్జి నిర్మాణానికిఅవసరమైన షాపులు తొలగించడంతో అనేకమంది షాపులు కోల్పోయి, ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారన్నారు. అదే పెద్ద ఫ్లైఓవర్ నిర్మిస్తే వందల సంఖ్యలో దుకాణాలు,వేల సంఖ్యలోజీవనోపాధి పొందేవారు , వీధి వ్యాపారులను ఇంటికి పంపించాల్సి వస్తుందని, అది ప్రజలందరికీ ,కూటమి ప్రభుత్వానికి శ్రేయస్కారం కాదని మాధవి పేర్కొన్నారు.ఈ వాస్తవాలను ప్రతి ఒక్కరూ ముఖ్యంగా వైసిపి నేతలు గ్రహించాలని ఆమె కోరారు.రాద్ధాంతం చేస్తే వైసీపీకిఉన్న 11 సీట్లుకూడా వాడడం ఖాయమని అన్నారు. ప్రజలు ఘోరంగా ఓడించడంతో, ఏదో ఒక పని కల్పించుకొనిపార్టీ ఉనికిని కాపాడుకోవటానికి శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం అంశం తెరమీదకు తెచ్చి తమ మీద బురద జల్లుతున్నారని మాధవి ఉదహరించారు. ఈప్పటికైనా అంబటి, మోదుగుల, ఇతర వైసిపి నాయకులు బుద్ధి తెచ్చుకొనిప్రతిపక్ష పాత్రను షించడం మాని ఇంటికే పరిమితం కావాలని హితవు పలికారు.తామే ప్రతిపక్ష పాత్ర ,అధికారపక్ష పాత్ర పోషిస్తున్నామనది గుర్తుంచుకోవాలన్నారు. తూర్పు ,పశ్చిమ లను,శంకర్ విలాస్ బ్రిడ్జిని తొలగించి విడదీశారన్న మోదుగుల వ్యాఖ్యలపై మాధవి మండిపడ్డారు.ఉచిత ప్రేలాపనలు మానుకుంటే మంచిదని సూచించారు. అలాగే షష్టిపూర్తికి బ్రిడ్జిపూర్తి అవుతుందంటూ ఆయన చేసినఎద్దేవా వ్యాఖ్యలపైఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు నూరైనా నిర్దేశిత కాలంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతామని ఎమ్మెల్యే మాధవి స్పష్టం చేశారు.

## మహిళ సాధికారిత లక్ష్యంగా త్వరలో

## 'గుంటూరు మహిళ' ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు వెబ్ సైట్

## ఎమ్మెల్యే గళ్ళ మాధవి

**గుంటూరు డిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

.మహిళ సాధికారిత, ప్రజా సమస్యల పరిష్కారం, సంక్షేమం లక్ష్యంగా రాబోయే ఏడాదిలో కార్యాచరణ విధానాలకు శ్రీకారం చుడుతున్నట్లు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి ప్రకటించారు. మంగళవారం శ్రీనివాసరావు తోటలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మహిళల కోసం ప్రత్యేక ఫిర్యాదుల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన మహిళల మనోవేదనలను మాధవి ఆలకించారు. పరిష్కార చర్యలకు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళల వ్యక్తిగత ,కుటుంబ,సంక్షేమ, సామాజిక సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా మంగళవారం నాడు, తాను నిర్వహిస్తున్న మహిళా గ్రీవెన్స్ డే కు అనూహ్యస్పందన లభించడం హర్షదాయకంగా ఉందన్నారు. ఆయా సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించే దిశగా పయనిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే నూతన సంవత్సరం ఆరంభం సందర్భంగా మహిళా



సాధికారిత లక్ష్యంగా 'గుంటూరు మహిళ' పేరుతో అనేక సామాజిక భద్రత, సంక్షేమ పథకాలను వారి దరికి చేర్చేలా శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. పశ్చిమ ప్రజల సమస్యల పరిష్కారానికి, వివిధకార్యాలయాలకు వెళ్లకుండానే ,కాళ్ల చెప్పులు అలిగిపోయేలా తిరిగే పరిస్థితి నుంచి విముక్తి



కలిగించేలా ,లిగళ్ళ మాధవి వెబ్ సైట్ లిప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తద్వారా ఇంటి నుండే సెల్ ఫోన్ ల ద్వారాతమ తమ సమస్యలను వెబ్సైట్లో పెడితే వెంటనే పరిష్కార చర్యలకు పూనుకుంటామని మాధవి వివరించారు .పశ్చిమ ప్రజల, ముఖ్యంగా మహిళల ఆర్థిక సామాజిక అభ్యున్నతి దిశగా ఈ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే మాధవి వివరించారు.

## ఏపీ సచివాలయ మార్గంలో ప్రమాదకరంగా మారిన లోతైన గుంత



## -మరమ్మతులు చేయించాలని

## మంత్రి లోకేష్ కు వినతి

మంగళగిరి డిసెంబర్ 16 ( లక్ష్యం న్యూస్) మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెం నుంచి వెలగపూడి ఏపీ సచివాలయం వైపు వెళ్లే ఆర్ అండ్ బీ రహదారి గుంత ప్రమాదకరంగా మారిందని పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినాయకుని ఆలయం సమీపంలో ఆర్ అండ్ బీ రోడ్డు మధ్యలో లోతైన గుంత పడటంతో రాత్రి వేళల్లో కనిపించక ప్రమాదాల భారిన పడుతున్నామని వాపోతున్నారు. తరచూ ఇదే మార్గంలో ఏపీ సచివాలయానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు వెళుతుంటారు. రహదారిపై భారీ గుంత గమనించకుంటే వారు సైతం ప్రమాదం భారిన పడే అవకాశం లేకపోలేదు. కావున రోడ్డుకు యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేయించేలా చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ను పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# హెల్మెట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు...!



**- తలకు బలమైన,గాయాలు తగలకుండా ప్రాణాలు కాపాడటంలో హెల్మెట్ పాత్ర ముఖ్యమైనది**

**- మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం అర్బన్ సీఐ లింగప్ప**

**- బద్వేలు టౌన్ నందు స్పెషల్ డ్రైవ్**

**బద్వేలు డిసెంబర్,16 లక్ష్యం న్యూస్:**

జిల్లా యస్.పి.నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మైదుకూరు సబ్ డివిజన్ డి.యస్.పిఏ.రాజేంద్రప్రసాద్ వారి ఉత్తర్వుల ప్రకారం మంగళవారం బద్వేలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ యస్ లింగప్ప మరియు ఎస్.ఐ యు.వై.జయరాములు వాహన తనిఖీలు చేశారు.ద్విచక్ర వాహనాలకు కాలుష్య ప్రమాణాల నిబంధనలు ఉల్లంఘించి బుల్లెట్ వాహనాల సైలెన్సర్ లు మార్చి నడుపుతున్న వారికి జరిమానా విధించి బైక్ ల సైలెన్సర్ లను తీసివేయించినారు వాటి స్థానంలో కంపెనీ సైలెన్సర్స్ బిగించిచారు మరోసారి శబ్ద కాలుష్యం చేసే ఇతర సైలెన్సర్ లు వాడితే బైక్ సీజ్ చేస్తామని హెచ్చరించారు.మైనర్ లకు స్కూటీలు బైక్లు ఇస్తే తల్లిదండ్రులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని జరిమానా విధిస్తామని తెలిపారు.డ్రైవింగ్ రాష్ డ్రైవింగ్ స్టంట్స్ లేదా వాహనాల్లో అక్రమ మార్పులు గుర్తిస్తే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.బుల్లెట్ వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు తీసి అతి శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించి తిరుగుతున్న యువకులకు కౌన్సిలింగ్ కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ సిఐ లింగప్ప ఎస్సై జయరాములు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నితీష్ కుమార్ క్షమాపణ చెప్పాలి

## -ఆవాజ్ డిమాండ్



**గుంటూరు డిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్ )**

బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాన్ని బట్టి ఓ కార్యక్రమంలో ముస్లిం మహిళా డాక్టర్ను కించపరిచే విధంగా హిజాబును తొలగించడాన్ని ఆవాజ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ అంశంపై ఒక బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వ్యక్తి ఈ విధంగా ప్రవర్తించడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని ఆవాజ్ కమిటీ కోరుతుంది .ఈ ప్రవర్తన వ్యక్తి స్వేచ్ఛ ,గౌరవము, స్వాభిమానాలకు సంబంధించిన అంశంగా చూడాలని రాజ్యాంగం కల్పించిన హక్కు మత సాంప్రదాయాలను పాటించే ఆర్టికల్ 19 ఉల్లంఘించే విధంగా మనోభావాలను కించపరిచే విధంగా ముఖ్యమంత్రి ప్రవర్తించడాన్ని ఖండిస్తూ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆవాజ్ కమిటీ డిమాండ్ చేస్తుంది. ముఖ్యమంత్రి ప్రవర్తన ఆరు నెలలు సావాసం చేస్తే వీరు వారు అవుతారు అనే విధంగా ఉన్నదని బిజెపి నాయకుల కంటే కూడా అసభ్యంగా ప్రవర్తించడం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉందని భవిష్యత్తులో ఈ విధమైనటువంటి చర్యలు పునరావతం కావకుండా చూడాలని కోరింది

## హెల్మెట్ ధరించు క్షేమంగా గమ్యం చేరు....!



**కొల్లిపర డిసెంబర్ 16 (జోష్నిక వెలుగు తెలుగు ప్రతినిధి):**

తలకు బలమైన గాయాలు తగలకుండా ప్రాణాలు కాపాడటంలో హెల్మెట్ పాత్ర ముఖ్యమైనదిచిన్నచిన్న కారణాలు చూపించి హెల్మెట్ ధరించకుండా పక్కన పెట్టడం సరైన కారణం కాదుమద్యం సేవించి వాహనం నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం లికొల్లిపర యస్.ఐ-యన్.సి ప్రసాద్ వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని కొల్లిపర యస్.ఐ యన్.సి.ప్రసాద్ వాహనదారులకు విజ్ఞప్తి చేశారు. నిన్న సాయంత్రం కరకట్ట వద్ద వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు. వాహనదారులకు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొల్లిపర యస్.ఐ యన్.సి.ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తలకు బలమైన గాయం తగలడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని ఆయన తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించడం జరుగుతుందని ఆయన అన్నారు. దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని వారు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, అదేవిధంగా, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే మైనర్లు వాహనాలు నడిపితే, వారి మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అయ్యప్ప దర్శనానికి వెళ్లి

## యువకుడు గుండెపోటుతో మృతి




కొల్లిపరలి డిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్)మండలంలోని జముడుపాడు పాలెం గ్రామానికి చెందిన 22 ఏళ్ళ చైతన్య అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు శబరిమల వెళ్లి మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. అయ్యప్ప స్వామి మాల ధరించి మండల కాలం దీక్ష ముగించుకున్న చైతన్య కన్నె స్వాముగా ఈ నెల 11వ తేదీన ఇరుముడి కట్టించుకుని తన స్నేహితులతో కలిసి శబరిమలకు వెళ్ళాడు. ఎరుమేలిలో పూజా కార్యక్రమంలో ముగించుకుని, పంబానదికి చేరుకుని అక్కడ స్నానం చేసిన అనంతరం చైతన్య ఆరోగ్యం క్షమించినట్లు కుటుంబీకులు తెలిపారు. చైతన్య కి కార్డియాక్ సమస్యగా గుర్తించిన శబరిమల డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం కొట్టాయం పంపారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 13వ తేదీన మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ట్రావెల్ కోర్ దేవస్వం బోర్డు వారు దేవాలయ ప్రత్యేక వాహనంలో చైతన్య పార్థివ దేహంలో సోమవారం ఉదయం జముడుపాడు పాలెం కు తీసుకువచ్చినట్లు తెలిపారు చైతన్య మృతితో జముడుపాడు పాలెం గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి.

# విశాఖ దక్షిణ నియోజకవర్గం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కున

## అందజేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖపట్నం లక్ష్యం న్యూస్ డిసెంబర్ 16**

విశాఖ దక్షిణ నియోజకవర్గం జోన్ 4 కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్సీ నిర్వహించారు, ఈ కార్యక్రమం లో వివిధ వార్డులనుండి వచ్చిన అర్జీలను విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ స్వయంగా స్వీకరించి ఆయా ప్రభుత్వ శాఖలా ప్రతినిధులకు అందచేశారు, అనంతరం వివిధ రకముల అనారోగ్య సమస్యలతో బాధపడిన పేద కుటుంబములకు చెందినవారు చికిత్స అనంతరము ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, ముఖ్య మంత్రి వర్యులు సదరు కుటుంబాల వారికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తము చెక్కుల ద్వారా ఆర్ధిక సహాయము అందజేశారు సదరు చెక్కులను దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతులమీదుగా లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేసినారు 29 వార్డుకు చెందిన చెన్న జీవ రత్నం గారికి రూ, 2,00,000/-, 31 వార్డుకు చెందిన విరోతి రాజేష్ గారికి రూ, రూ,47,500/-, 32 వార్డుకు చెందిన కమిరెడ్డి వెంకట మోహన్ రెడ్డి గారికి రూ, 1,26,868/-ఈ కార్యక్రమం లో బాధితులతో పాటు ప్రభుత్వ అధికారులు, ఆ యా వార్డులకు చెందిన కూటమి వార్డ్ కార్పొరేటర్లు, వార్డ్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మాణ వ్యర్థాలను కాంట్రాక్టర్‌తొలగించాలి.



**గుంటూరుడిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్)**

నగరపాలక సంస్థ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా చేపట్టిన సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణ సమయంలో నిర్దేశిత ప్రమాణాల మేరకు క్యూరింగ్ జరిగేలా ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. మంగళవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇంజినీరింగ్ ఏఈలు, డిఈఈలు, ఈఈలతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, సిసి రోడ్లు, డ్రైన్లను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేస్తున్నామని, వాటిని నిర్దేశిత నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ చేయకుంటే ప్రజాధనం వృధా అవుతుందన్నారు. కనుక పనులు జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండి పర్యవేక్షణ చేయాలన్నారు. నాణ్యత కల్గిన మెటీరియల్ వినియోగం, క్యూరింగ్ పై ద్రుష్టి పెట్టాలన్నారు. నూతన రోడ్ల ప్రతిపాదనల్లో ఎండ్ టు ఎండ్ ఉండేలా చూడాలన్నారు. పనులు పూర్తైన వెంటనే తమ ఇన్స్పెక్షన్ అనంతరం బిల్లుల చెల్లింపు కోసం నిధి పోర్టల్లో అప్ లోడ్ చేయాలన్నారు. రోడ్లు, డ్రైన్ల నిర్మాణ అనంతరం సదరు కాంట్రాక్టరే నిర్మాణ వ్యర్థాలను తొలగించాలని స్పష్టం చేశారు. ఏఈల వారీగా అభివృద్ధి పనులకు సంబంధించి టెండర్ పొందినవి, ప్రారంభించినవి, ప్రారభించనవి వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని హెచ్ డీని ఆదేశించారు. అనంతరం త్రాగునీటి సరఫరాపై సమీక్షించి, ఏఈలు, ఎమినిటి కార్యదర్శులు త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఫిర్యాదులు అందితే డిఈఈలు నేరుగా ప్రత్యక్ష పరిశీలన చేసి పరిష్కారం చేయాలన్నారు. నగరంలో నూతనంగా నిర్మాణం చేయనున్న రిజర్వాయర్లు, యూపిహెచ్ లకు ఈ నెల 21న కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంఖుస్థాపన చేస్తారని, అందుకు స్థానిక ఎమ్మేల్యేలు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని ఈఈలను ఆదేశించారు.సమావేశంలో ఎస్ఈ (ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఈఈలు కోటేశ్వరరావు, విష్ణు, వేణు గోపాల్, అసిస్టెంట్ ఎగ్జామినర్ తిరుపతయ్య, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో కార్యక్రమం

## పై కారంపూడి పి హెచ్ సి లో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం

### పల్స్ పోలియో కార్యక్రమన్ని విజయవంతం చేయాలని కోరిన తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్







**కారంపూడి, డిసెంబర్16, లక్ష్యం న్యూస్**

స్థానిక పి హెచ్ సి వైద్యశాలలో ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పై టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం మంగళవారం స్థానిక పి హెచ్ సి లో జరిగింది. ఈ సమావేశం కారంపూడి పి హెచ్ సి వైద్యఅధికారి డాక్టర్ రమ్య, డాక్టర్ కె. లక్ష్మి మౌనిక, గాదెవారిపల్లి పి హెచ్ సి వైద్యఅధికారి డాక్టర్ ఎం. విజయ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ పాల్గొని ఈ నెల 21వ తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమన్ని విజయవంతం అయ్యేలా వైద్యఅధికారులు, సిబ్బంది సహకరించాలని అన్ని గ్రామాలలో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా తల్లితండ్రులు పోలియో చుక్కలు వేపించాలని తహసీల్దార్ కోరారు. పిల్లలకు వేసే రెండు చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి పోలియో చుక్కలు ఎంతగానో అవసరం అని ఆయన అన్నారు. మండలంలో ఐదు సంవత్సరాల వయస్సు లోపు చిన్నారులు 5785 మంది ఉన్నారని వారందరికీ నూటికి నూరు శాతం పోలియో చుక్కలు వేయించే విధంగా వైద్యఅధికారులు కృషిచేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రవికుమార్, ఎలక్ట్రికల్ జేఈ సిద్దేశ్వరరావు, ఐసిడిఎస్ అంగనవాడి కార్యకర్తలు కె. శకుంతల, కె. సైదమ్మ, హెల్త్ సూపెర్వైజర్ కే. మల్లయ్య, రసూల్, మస్తాన్ వలి, ఎం. లాలు నాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# 2036 నాటికి పిల్లలు, వృద్ధులు సమానం

**హైదరాబాద్, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:**

ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, జాతీయ జనాభా కమిషన్ 'జనాభా అంచనా నివేదిక 2011-2036'లో నమోదు చేసినన ఆయుర్దాయం పెరుగుదల గురించి ఆసక్తిక విషయాలు వెల్లడయ్యాయి. ఆడవారి కంటే మగవాళ్లు తక్కువగా జీవిస్తున్నారు.పురుషుల సగటు ఆయుర్దాయం 2011-2015 కాలంలో సుమారు 67.10 సంవత్సరాలు ఉండగా, 2031-2035 నాటికి 71.40 సంవత్సరాలకు పెరుగుతుందని అంచనా. అదే కాలంలో స్త్రీల ఆయుర్దాయం దాదాపు 71.10 సంవత్సరాల నుండి 75.60 సంవత్సరాలకు పెరగడంతో వారు మరింత మెరుగ్గా బతుకుతారని భావిస్తున్నారు. అంటే ఇప్పటిదాకా మగాళ్ల కంటే మహిళలే ఎక్కువగా జీవిస్తున్నారు. భవిష్యత్తులు కూడా ఇది ఇలాగే కొనసాగనుంది.శిశు మరణాల రేటు తగ్గుదలతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో మొత్తం సంతానోత్పత్తి రేటు కూడా గణనీయంగా తగ్గుతోంది. 2013-2035 మధ్య తెలంగాణ సంతానోత్పత్తి రేటు 1.5కి తగ్గుతుంది. పుట్టే పిల్లల సంఖ్య తగ్గడం, ఎక్కువ కాలం జీవించే వ్యక్తులతో జనాభాలో అధిక వయస్సు వర్గాలవారు ఉంటారని వైద్యులు అభిప్రాయపడుతున్నారు.తెలంగాణతో సహా భారత రాష్ట్రాల జనాభా పరిస్థితి మారుతోందని, ప్రజలు ఎక్కువ కాలం జీవించడమే కాకుండా జనాభాలో వృద్ధాప్యం కూడా పెరుగుతోందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ప్రజారోగ్య విధాన నిపుణులు ఈ నివేదికలోని అంశాల గురించి ప్రస్తావిస్తున్నారు.60 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న జనాభా నిష్పత్తి గణనీయంగా పెరుగుతుందని అంచనా. 2036 నాటికి రాష్ట్రంలో పిల్లలు ఉన్నంత మంది వృద్ధులు ఉంటారు. సంతానోత్పత్తి రేటును తగ్గుదల, వేగంగా పెరుగుతున్న వృద్ధుల జనాభాను నిర్వహించడంలో కొత్త సవాలును వచ్చే అవకాశాలు ఉన్నాయని నివేదిక చెబుతోంది.జనాభా వృద్ధి రేటు చుసుకుంటే (2011-2015లో 7.1 శాతం), (2016-20లో 5.4), (2021-25లో 3.5), (2026-30లో 1.7), (2031-35లో 0.3)గా ఉంది.శిశు మరణాల రేటు (2011-2015లో 39 శాతం), (2016-20లో 35), (2021-25లో 32), (2026-30లో 29), (2031-35లో 27 శాతం) ఉంది. మొత్తం సంతానోత్పత్తి రేటు తగ్గింది.(2011-2015లో 1.68 శాతం), (2016-20లో 1.61), (2021-25లో 1.54), (2026-30లో 1.51), (2031-35లో 1.50)గా ఉంటుంది.

# డి.ఎస్.ఓ. ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం పై అవగాహనా సదస్సు





**పల్నాడు జిల్లా బ్యూరో, నరసరావుపేట, డిసెంబర్ 16, లక్ష్యం న్యూస్ :**

పల్నాడు జిల్లా సివిల్ సప్లై అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు సమాచార హక్కు చట్టం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి (డి.ఎస్.ఓ) ఎం.వి.ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ఏ సమయంలో ఏ చట్టాన్ని వినియోగించాలో తెలిసుండాలని, ప్రతి ఒక్కరూ తప్పకుండా తెలుసుకోవలసిన చట్టాలలో అతిముఖ్యమైనది సమాచార హక్కు చట్టం అని, ఈ చట్టం ద్వారా ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా మనకు కావలసిన సమాచారం కోరవచ్చు అని తెలిపారు. ఏ.పి. వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పిల్లి యజ్ఞ నారాయణ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ననుసరించి మనకు కావలసిన సమాచారాన్ని ఏ విధంగా కోరాలి, అర్జీ ఎవరికి ఎలా దాఖలు చేయాలి వివరంగా తెలియజేసారు. ఈ సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వ కార్యాలయాల్లో జవాబుదారి విధానం పెరిగిందని, ఇది అవినీతి అధికారుల అవినీతి చిట్టా బహిర్గతం చేయుటకు ఉపయోగపడుతుందని, అందుకే దీనిని ప్రజల చేతులలో పాసుపతాస్త్రం అంటారని తెలిపారు. ఏ.పి.సి.ఆర్.పి.ఎఫ్. పల్నాడు జిల్లా అధ్యక్షులు చేగు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వ కార్యాలయంలో అయినా ఈ సమాచార హక్కు చట్టం ద్వారా మనకు కావలసిన సమాచారాన్ని కోరే హక్కు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.సి.ఆర్.పి.ఎఫ్. మస్తాన్ వలి, మహిళా ప్రెసిడెంట్ కృష్ణకుమారి, ఎస్.డి.టి. ఏ.వి.రామకృష్ణ, డి.ఎస్.ఓ. కార్యాలయ సిబ్బంది, ప్రజలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో ఉచిత శిక్షణ






**(మొదటిపేజీ తరువాయి )**- వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను నిర్వీర్యం చేసింది

- ప్రతిభకు పేదరికం అడ్డు కారాదనే విద్యార్థులకు కూటమి ప్రభుత్వం చేయూత
- పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం
- సివిల్స్ కోచింగ్ అభ్యర్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణను ప్రారంభించిన మంత్రి డా. స్వామి

అమరావతి / విజయవాడ, డిసెంబర్ 16 (లక్ష్యం ప్రతినిధి) : ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణను మంత్రి డా. స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను నిర్వీర్యం చేసింది. ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నాం. రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో 340 మందికి సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నాం. శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్డడీ మెటీరియల్స్ తో పాటు బోజనం, వసతి ఉచితంగా కల్పిస్తున్నాం. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని పేద విద్యార్థుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల చేయూతనిస్తోంది. సివిల్స్ కోచింగ్ అభ్యర్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం. డా.బిఆర్ అంబేద్కర్ స్డడీ సర్కిళ్ల ద్వారా పేద విద్యార్థుల్ని పెద్ద మెత్తంలో ఐఏఎస్ చేయాలన్న సంకల్పంతో ముందుకెళ్తున్నాం. విశాఖ కేంద్రంగా రాష్ట్రంలోని అభ్యర్దులందరికీ సివిల్స్ ఉచిత శిక్షణిచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్టు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్డడీ సర్కిల్ డైరెక్టర్ ఐ.ఏ.యస్ వి. ప్రసన్న వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఐ.ఏ.యస్ బి. లావణ్యవేణి, ఐ.ఏ.యస్ సదా భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్స్ కు 22 నుంచి ట్రైనింగ్



విజయవాడ, డిసెంబర్ 16 లక్ష్యంన్యూస్:

పోలీసు శాఖలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కానిస్టేబుళ్ల భర్తీ ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి చేసింది. గత ప్రభుత్వం వదిలేసిన కానిస్టేబుల్ పోస్టుల భర్తీని తాము విజయవంతంగా పూర్తి చేశామని కూటమి నేతలు చెబుతున్నారు. 6,100 మందిని రిక్రూట్ చేసుకునేందుకు నోటిఫికేషన్ రాగా, అందులో 6,014 మంది సెలక్ట్ అయ్యారు. తరువాత 5,757 మంది ట్రైనింగ్ కు ఎంపిక కాగా.. సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్ విభాగంలో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. కానిస్టేబుల్ పోస్టులకు ఈ నెల 22 నుంచి ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు పోలీసు శాఖలోకొత్తగా జాయిన్ అవుతున్న వారితో మంగళవారం సమావేశం అయ్యారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పెండింగ్ లో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ ను పూర్తి చేసి ఉద్యోగాల భర్తీ చేపట్టి ప్రక్రియను పూర్తి చేసింది.కొన్ని నెలల నెలల కిందట ఏపీలో మెగా డీఎస్సీ నిర్వహించి 15,941 మందికి ఉద్యోగాలు ఇచ్చింది రాష్ట్ర ప్రభుత్వం. తాజాగా 6,104 పోస్టులతో పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల ఖాళీలను భర్తీ చేసింది. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చిందని కూటమి నేతలు విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యపై దృష్టి పెట్టి యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడంతో పాటు శాంతి భద్రతల్ని పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమని ప్రభుత్వం రిక్రూట్ మెంట్ ప్రక్రియ పూర్తి చేసింది. రిక్రూట్మెంట్ పై దాఖలైన 31 రిట్ పిటిషన్లు కోర్టుల్లో చట్టబద్ధంగా సమాధానం చెప్పి సమస్యను ఏపీ ప్రభుత్వం పరిష్కరించింది. నియామక పరీక్షలు కూడా రికార్డ్ టైమ్‌లో పారదర్శకంగా నిర్వహించారు. కేవలం 60 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించారు. ఇప్పటికే అభ్యర్థులు ఆయా జిల్లాల్లో నియామక పత్రాలు అందుకున్నారు.

# ఫ్రీ క్యాన్సర్ వ్యాక్సిన్

మాస్కో, డిసెంబర్ 15 లక్ష్యంన్యూస్:
క్యాన్సర్.. ప్రస్తుతం సమాజంలో వేగంగా విస్తరిస్తున్న వ్యాధుల్లో ఇదీ ఒకటి. మారుతున్న జీవనశైలి.. ఆహారపు అలవాట్లు, వాతావరణ పరిస్థితుల కారణంగా స్త్రీపురుష బేధం లేకుండా.. వయసుతో సంబంధం లేకుండా.. క్యాన్సర్ విస్తరిస్తోంది. ఇప్పటి వరకు చికిత్స తప్ప నివారణ లేని వ్యాధి. అయితే దీనికి రష్యా శుభవార్త చెప్పింది. క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ అభివృద్ధి చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. త్వరలో ప్రపంచవ్యాప్తంగా ఉచితంగా అందిస్తామని కూడా తెలిపింది. ఈ ఆవిష్కరణ ఆరోగ్య రంగంలో భారీ మలుపును తీసుకురావచ్చు. ఈ వ్యాక్సిన్ ఎఖీఔం సాంకేతికతపై ఆధారపడి రూపొందించబడింది, ఇది శరీరంలో క్యాన్సర్ కణాలను గుర్తించి నశింపజేసే రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మెలనోమా, లంగ్ క్యాన్సర్, ప్యాన్క్రియాస్ వంటి ఆరు ముఖ్య రకాలపై ప్రధానంగా పనిచేస్తుంది. రష్యా గమాలేయా జాతీయ ఎపిడెమాలజీ ? మైక్రోబయాలజీ రీసెర్చ్ సెంటర్‌లో అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌కు 'ఫ్యూచర్?వీ' అనే పేరు ప్రతిపాదించారు. మొదటి, రెండవ దశ ట్రయల్స్‌లో 100 మంది పైగా రోగులపై పరీక్షలు విజయవంతమయ్యాయి. ట్యూమర్ పరిమాణం 30?50% తగ్గడం, రోగ నిరోధకత పెరగడం గమనించారు. మూడవ దశ 2026లో ప్రారంభం కానుంది, ఇందుకు డబ్ల్యూహెచ్‌వో, ఈఎంఏ ఆమోదాలు కోరుతున్నారు. 2026 చివరి నుంచి ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ వ్యాక్సిన్ ఉచితంగా అందజేయనున్నారు. రష్యా ప్రభుత్వం, గమాలేయా సెంటర్, అంతర్జాతీయ సంస్థల సహకారంతో 10 కోట్ల డోసులు ఉత్పత్తి చేయబడతాయి. దిగువ ఆదాయ వర్గాలు, అభివృద్ధి చెడుతున్న దేశాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. భారత్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలతో ఒప్పందాలు కుదిరినట్లు వెల్లడించింది. మరోవైపు ప్రపంచ ఆరోగ్య సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి, కానీ పూర్తి డేటా ప్రచురణకు ఆందోళన వ్యక్తం చేశాయి. పేటెంట్ హక్కులు, ఉత్పత్తి సామర్థ్యం ప్రధాన సవాళ్లు. విజయం సాధిస్తే, క్యాన్సర్ మరణాలు 40% తగ్గవచ్చని నిపుణులు అంచనా. ఈ వ్యాక్సిన్ విస్తరణతో క్యాన్సర్ చికిత్స ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి. పర్సనలైజ్డ్ మెడిసిన్‌కు మార్గం సుగమం అవుతుంది. మరిన్ని ట్రయల్స్ జరిగిన తర్వాత పూర్తి అమలు సాధ్యమవుతుంది.

# రైస్ మిల్లులపై కొరవడిన నిఘా

నిజామాబాద్, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:
కామారెడ్డి జిల్లా బీర్కూర్ నసుల్లాబాద్ మండలంలోని రైస్ మిల్లులపై సంబంధిత అధికారుల నిఘా కరువైంది. ఏకంగా బయట నుంచి ఆటోలో బియ్యం, నూకలు రావడం పట్ల తర్వాత చర్చనీ అంశంగా మారింది. కాగా మధ్యాహ్నం వేళలో ఈ ఆటో రైస్ మిల్ లోకి రాగా అధికారులకు సమాచారం ఇచ్చిన అధికారులు రైస్ మిల్లర్లకు వత్తాసు పలికి కాలయాపన చేసి రాత్రి వరకు ఎలాంటి కేసు నమోదు చేయకపోవడం రైస్ మిల్లు సీజ్ చేయకపోవడం బట్టి చూస్తే అధికారులు రైస్ మిల్లర్లకు ఏ మేరకు వత్తాసు పలుకుతున్నారు ఇట్టే అర్థమవుతుంది రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలుకుతున్నారని అక్రమ దందా చేయడానికి చర్చించుకుంటున్నారు. ఏదైనా సంఘటన జరిగితే వెంటనే స్పందించే అధికారులు అక్కడున్నక్కడున్నాం ఎలక్షన్ డ్యూటీలో ఉన్నామంటూ కాలయాపన చేసి రైస్ మిల్లర్లకు పరోక్షంగా వత్తాసు పలికి ఈ సంఘటన నీరుగారిచేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఏదైనా రైస్ మిల్లులో బయటనుంచి ఒక్క ఎత్తు వచ్చిన దానిని వెంటనే సీజ్ చేయాల్సిన సంబంధిత అధికారులు పూర్తిస్థాయిలో కాలయాపన చేసి రేపు మాకు అంటూ ఏదో వచ్చాం వెళ్ళాం అనే చందంగా మార్చారని సమాచారం. నసురుల్లాబాద్, బీర్కూరు రైస్ మిల్లులపై అనేక కథనాలు వచ్చిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని, దీంతో రైస్ మిల్లల్లో అక్రమాలు అనేకంగా చోటు చేసుకుంటున్నాయి. అక్రమ దందా దర్జాగా కొనసాగుతున్న సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు, జిల్లా స్థాయి అధికా రులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అసలు మతల అర్థమవుతుందని ఆయా మండలాల వాసులు చర్చించుకుంటున్నారు బయటనుంచి వచ్చిన ఆటోలో సుమారు పాతికకు పైగా సంచుల్లో బియ్యం నూకలు ఉండగా అధికారులు బయటకు వెళ్లి సాయంత్రం వచ్చేలోపు సంచులు తారుమారు కావడంతో పాటు మొత్తం నూకలు ఉన్నట్లు రైస్ మిల్లులో తారుమారు జరిగాయని ఆరోపణలు ఉన్నాయి. ముందుగా రెవెన్యూ అధికారులు సీజ్ చేస్తామని చెప్పి కామారెడ్డి నుంచి ఉన్నతాధికారులు వస్తున్నారని కాలయాపన చేయడం వెనుక అసలు మతల ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే రైస్ మిల్లులో అక్రమాలు ఏ మేరకు జరుగుతున్నాయో అధికారులు ఎలాంటి నిఘా వేశారో ఇట్టే అర్థమవుతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా నసురుల్లాబాద్ బీర్కూరు రైస్ మిల్లులపై ప్రత్యేక టీం ద్వారా ఏర్పాటు చేస్తే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని అక్రమాలు జరిగిన రైస్ మిల్లులను సీజ్ చేయడం కేసులు నమోదు చేయకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటని కంచే చేను మేసిన చందంగా సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. బయటనుంచి ఆటోలో ఒక్క గింజ కూడా వస్తే రైస్ మ్మి చర్యలు తీసుకుంటున్నామన్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకున్నారు అని సంఘటన జరిగి ఒకరోజు గడిచిన కాలయాపన చేశారని తప్ప ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ సంఘటనపై చర్యలు తీసుకుంటారా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఆయా మండలాల్లో రైస్ మిల్లులలో అక్రమాలు జరిగేలా వత్తాసు పలుకుతారా వేచి చూడాలని ఆయా మండలాల వాసులు అభిప్రాయపడుతున్నారు.

# అక్కరకు కాని సంక్షేమ పథకాలు

మెదక్, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:
రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను హస్తగతం చేసుకున్నామని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు పైకి చెబుతున్నా, అంతర్గతంగా మాత్రం ఆందోళన చెందుతున్నారు. పంచాయతీ పోరులో బీఆర్ఎస్ గ్రాఫ్ అనూహ్యంగా పెరగడం, రెండు వేలకు పైగా సర్పంచ్ స్థానాలు గెలుచుకోవడంతో కాంగ్రెస్ నాయకుల్లో అంతర్మథనం మొదలైంది. అనుకున్న లక్ష్యానికి ఎందుకు చేరుకోలేపోయామనే అంశంపై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందిడీసీసీ అధ్యక్షులు, పార్టీ నాయకులు, క్షేత్రస్థాయిలోకి వెళ్లి సీరియస్‌గా పనిచేయలేదని.. అసంతృప్తులను, అసమ్మతిని బుజ్జగించి దారిలోకి తీసుకురావడంలో డీసీసీ అధ్యక్షులతో పాటు ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల పార్టీ నాయకులువిఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నా యి. రెబల్స్‌ను బుజ్జగించి.. పోటీ నుంచి తప్పించకుండా వదిలేయడం వల్లే పంచాయతీ పోరులో అనుకున్న లక్ష్యం సాధించలేకపోయామనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితి వల్లే ఓట్లు బాగా చీలి బీఆర్ఎస్, బీజేపీ లాభపడ్డాయి అని అంటున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించడంలోనూ వెనకబడిపోయినట్లుగా కాంగ్రెస్ నేతలు గుర్తించినట్లుగా గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. అయితే 70 నుంచి 80 శాతం వరకు సర్పంచ్‌లను గెలుచుకుంటామని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి చెబుతున్న విషయం తెలిసిందేకానీ, రెండు విడతల్లో 8,555 గ్రామాల్లో ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ పార్టీ 4,579 పంచాయతీల్లో మాత్రమే విజయం సాధించింది. ఇక బీఆర్ఎస్ 2,357, బీజేపీ 457, ఇతరులు 1,162 సర్పంచ్ స్థానాల్లో గెలుపొందారు. రెండు విడతల్లో వచ్చిన ఫలితాలు మూడో విడతలో పునరావృతం కాకుండా జగ్రత్తపడాల్సిన అవసరం ఉందని, అందుకు ప్రతి నాయకుడు అప్రమత్తంగా ఉండాలని గాంధీభవన్ నుంచి డీసీసీ అధ్యక్షులు, స్థానిక నాయకులకు ఆదేశాలు వెళ్లినట్లుగా తెలిసింది. ఇదే పరిస్థితి కొనసాగితే, త్వరలోనే పార్టీపరంగా జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పోరేషన్ల ఎన్నికల్లో నష్టం జరుగుతుందని పార్టీ పెద్దలు హెచ్చరిక కూడా చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ వెయ్యిలోపే సర్పంచ్‌లు గెలుస్తుందని కాంగ్రెస్ నేతలు మొదటి నుం చి భావించారు. కానీ, ఫలితాలు చూస్తే ఆశ్చర్యపడాల్సిన పరిస్థితి వచ్చిందని వారు చెబు తున్నారు. చాలా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు గట్టిపోటీ ఇచ్చారని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున మం త్రులు, కొందరు ఎమ్మెల్యేలతో పాటు డీసీసీ నాయకుల్లో కొందరు పనిచేసినా.. మరికొందరు పెద్దగా దృష్టి సారించలేదని, అందుకే సగం స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చిందని గాంధీభవన్ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ లాంటి సంక్షేమ పథకాలు అందజేస్తున్నా ఫలితాలు ఆశించిన మేర ఫలితాలు రాలేదనే చర్చ జరు గుతోంది. మరోవైపు బీఆర్ఎస్ స్థానిక క్యాడ ర్ పంచాయతీ ఎన్నికలను సవాల్‌గా తీసుకుని.. కాంగ్రెస్‌కు ధీటుగా పనిచేసి 2 వేలకు పైగా సర్పంచ్‌లను గెలిపించుకున్నారని చర్చ జరుగుతోందిబీజేపీ కూడా ఊహించని విధంగా ఫలితాలను సాధించుకుంది. రెండు విడతలు కలిపి 457 పంచాయతీలు గెలవడంపై ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వమే ఆశ్చర్యం వ్యక్తం చేస్తోంది. ఇక స్వతంత్రులు కూడా 1,162 గెలవడం అధికార పార్టీని మరింత ఆందోళనకు గురిచేస్తున్నది.

# ఆస్ట్రేలియా నిందితుల కేరాఫ్ హైదరాబాద్...?

హైదరాబాద్, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:
ఆస్ట్రేలియాలోని ప్రసిద్ధ బాండీ బీచ్‌లో డిసెంబర్ 14 సాయంత్రం జరిగిన దారుణమైన షూటింగ్ ఘటనలో 15 మంది మరణించగా, 24 మందికి గాయాలయ్యాయి. దాడి చేసినవారిని తండ్రికొడుకులు అయిన సజీద్ అక్రమ్, నవీద్ అక్రమ్ గా గుర్తించారు. సజీద్ ఘటనాస్థలంలోనే పోలీసుల కాల్పుల్లో మరణించాడు. నవీద్ గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విరిద్దరూ మొదట పాకిస్తాన్ నుంచి వలస వచ్చారని అనుకున్నారు. కానీ వారు భారత్ లోని హైదరాబాద్ నుంచి వచ్చినట్లుగా తాజాగా గుర్తించారు. సజీద్ అక్రమ్ హైదరాబాద్‌కు చెందినవాడు. 1998లో స్టూడెంట్ వీసాపై ఆస్ట్రేలియాకు వెళ్లాడు. అక్కడ క్రిస్టియన్ మహిళను పెళ్లి చేసుకున్న తర్వాత కుటుంబం అతనితో సంబంధాలు తెంచుకుందని ఇక్కడి అతని బంధువులు చెబుతున్నారు. సజీద్ తల్లి ఇప్పటికీ హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ అతను ఆమె గురించి ఎన్నడూ అడిగి తెలుసుకోలేదని సోదరుడు తనను సంప్రదించిన మీడియా ప్రతినిధులకు చెబుతున్నాయి. ఆస్తి పంపకాల కోసమే ఓ సారి సజీద్ హైదరాబాద్ వచ్చినప్పుడు సోదరులతో గొడవ పడినట్లుగా తెలుస్తోంది. అధికారులు కుటుంబాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. మిగతా కుటుంబ సభ్యులను కూడా ప్రశ్నించనున్నారు. సజీద్ తండ్రి సౌదీ అరేబియాలో ఉపాధి కోసం వెళ్లాడు. అక్కడి నుంచి తిరిగి వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో అపార్ట్‌మెంట్ కొనుగోలు చేశాడు. డిసెంబర్ 14న బొండి బీచ్ సమీపంలోని పార్క్‌లో హనుక్కా ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇద్దరు షూటర్లు ఫుట్‌బ్రిడ్జ్ నుంచి కాల్పులు ప్రారంభించారు. ఒకరు నలుపు దుస్తులు, మరొకరు తెలుపు ప్యాంట్ ధరించి ఉన్నారు. దాడి మొదలై మూడు నిమిషాలకు 43 ఏళ్ల అహ్మద్ అల్-అహ్మద్ అనే వ్యక్తి ఒక షూటర్‌ను వెనుక నుంచి దాడి చేసి ఆయుధాన్ని లాగేశాడు. అతను గాయపడ్డాడు కానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అతన్ని "హీరో"గా కొనియాడుతున్నారు. పోలీసులు షూటర్లతో కాల్పులు జరిపి సజీద్‌ను అక్కడే చంపారు. నవీద్‌ను గాయపరిచారు. సజీద్‌కు ఆరు ఆయుధాలకు లైసెన్స్ ఉంది. దాడికి ముందు తండ్రి-కొడుకు ఫిలిప్పీన్స్‌కు వెళ్లి 28 రోజులు ఉన్నారు. ఆ ప్రయాణం దర్యాప్తు చేస్తున్నారు. కారులో ఇస్లామిక్ స్టేట్ జెండాలు, బాంబులు దొరికాయి. దీంతో ఉగ్రవాద శిక్షణ కోసం వెళ్లి వచ్చారని అనుమానిస్తున్నారు.

**అసలేం జరిగిందంటే**

ఫిలిప్పీన్స్ ఇమ్మిగ్రేషన్ బ్యూరో తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు సాజిద్ అక్రమ్ (50) ఇండియన్ పాస్‌పోర్ట్ ఉపయోగించి ఫిలిప్పీన్స్‌లోకి వచ్చినట్టు తెలిపారు. అతడు కుమారుడు, మరో నిందితుడైన నవీద్ అక్రమ్ (24) ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌తో ప్రయాణించారని, ఇద్దరూ నవంబరు 1న సిడ్నీ నుంచి వచ్చి నవంబరు 28 వరకు ఉన్నారని పేర్కొన్నారు. ఇమ్మిగ్రేషన్ విభాగం అధికార ప్రతినిధి డానా సాండోవోల్ మాట్లాడుతూ... సాజిద్, నవీద్‌లు తాము దావో నగరానికి వెళ్తున్నామని డిక్లరేషన్ ఇచ్చి, సిడ్నీకి రిటర్న్ టిక్కెట్లు బుక్ చేసుకున్నారని తెలిపారు. సాజిద్ అక్రమ్ భారత్ పాస్‌పోర్ట్, అతడి కుమారుడు నవీద్ ఆస్ట్రేలియా పాస్‌పోర్ట్‌లను ఉపయోగించారని చెప్పారు. ఇస్లామిక్ స్టేట్‌తో సంబంధం ఉన్న నెట్‌వర్క్‌లు ఫిలిప్పీన్స్‌లో పనిచేస్తున్నాయని తెలిసింది. ఆ దేశ దక్షిణ ప్రాంతంలో ఇవి కొంత ప్రభావాన్ని చూపాయి. 2017 మరావి ముట్టడి సమయంలో ప్రభావం చూపిన ఉగ్రమూక దక్షిణ మిండానావో ద్వీపంలో ప్రస్తుతం బలహీనపడి చిన్న సమూహాలకే పరిమితమైంది. 'ప్రాథమిక నివేదికలు ఐఎస్ ప్రేరణతో జరిగిన ఉగ్రదాడిని సూచిస్తున్నాయి.. తండ్రీకొడుకులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారు' అని ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీస్ కమిషనర్ క్రిస్సీ బార్రెట్ మీడియాకు తెలిపారు. కాగా, సాజిద్ హైదరాబాద్‌లోనే పాస్‌పోర్ట్ పొందినట్టు గుర్తించారు. స్టూడెంట్ వీసాతో 1998 నవంబరులో ఆస్ట్రేలియాకు వెళ్లిన అతడు.. 2001లో పార్ట్నర్ వీసా, 2002లో రెసిడెంట్ రిటర్న్ వీసా పొందాడని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. ఐరోపాకు చెందిన మహిళ వెనరా గ్రోసాను వివాహం చేసుకున్న సాజిద్‌కు కుమారుడు నవీద్, కుమార్తె ఉన్నారని, వారికి ఆస్ట్రేలియా పౌరసత్వం ఉందని చెప్పారు. గత 25 ఏళ్లలో కేవలం ఆరుసార్లు మాత్రమే సాజిద్ అక్రమ్ హైదరాబాద్‌కు వచ్చి వెళ్లాడని అన్నారు. 2017లో తన తండ్రి మరణించినప్పుడు వచ్చినా అంత్యక్రియలకు మాత్రం హాజరుకాలేదు, తర్వాత 2022లో టోలిచౌక్‌లోని తమ ఆస్తులను అమ్ముకోడానికి వచ్చాడని డీజీపీ వివరించారు. ఇప్పటికీ సాజిద్ వద్ద ఇండియన్ సాప్‌పోర్ట్ ఉందన్నారు. హైదరాబాద్‌లో బీకామ్ చదివిన సాజిద్‌పై ఇక్కడ ఎటువంటి క్రైమ్ రికా?ర్డులు లేవని వివరించారు.

# రైతు వ్యతిరేక విధానాలను చంద్రబాబు ప్రభుత్వంవీడాలి




గుంటూరుడిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్)
చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను రోజురోజుకు పెంచుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం కొత్తపేట సిపిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రైతుల బాధను ఆలకించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి రైతులతో పాటు ఏ పంట పండించే రైతైనా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అప్పులు చేసి పంటలు వేసి, ఎరువులు%-%పురుగుమందుల ఖర్చులు భరించి చివరికి పంట చేతికి వచ్చిన దశలో గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ఆశ్రయించినా స్పందన లేకపోవడం దురదృష్టకరమన్నారు. రైతుల ఆత్మహత్యలు కొనసాగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతుల సమస్యలపై సిపిఐ-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్ యార్డులు, కలెక్టర్ కార్యాలయాలు, గుంటూరులోని సీసీఐ కార్యాలయం వద్ద వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించకపోవడం ప్రజలంతా చూస్తున్నారని చెప్పారు. ఎన్నికల ముందు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని విస్మరించడం శోచనీయమన్నారు. అన్నం పెట్టే రైతన్నకు కనీస మద్దతు ధర కూడా ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని విమర్శించారు. రైతుల కన్నీళ్లు తుడవడానికి రాష్ట్ర ప్రజానికమంతా సమాయత్తం కావాలని జంగాల అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

# ఇందన వనరుల పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత



**గుంటూరు, డిసెంబరు 16 (లక్ష్యం న్యూస్)** ఇందన వనరుల పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జాతీయ ఇందన వనరుల పొదుపు వారోత్సవాలలో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని మంగళవారం కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీయా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తో కలసి ప్రారంభించారు. ఇందన పరిరక్షణ , పొదుపు చిట్కాల ప్రచార పోస్టర్లును ఆవిష్కరించి, ఇందన వనరులను పొదుపు పాటిస్తామని, వృధాను అరికడతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందన వనరుల పొదుపు పాటించటం వలన భవిష్యత్తు తరాలకు ఇందన భద్రత భరోసా కల్పించటం సాధ్యం అవుతుందన్నారు. విద్యుత్ ను పొదుపుగా వినియోగించటం ద్వారా విద్యుత్ ఉత్పత్తి వలన వచ్చే కార్బన ఉద్గారకాలను తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. ఇందన వనరుల ఉత్పత్తిని తగ్గించటం వలన వీటికి వినియోగించే బొగ్గు, గ్యాస్, క్రూడ్ అయిల్ వంటి శిలాజ ఇందనాలు, సహజ వనరులను కాపాడుకోవచ్చని వివరించారు. జాతీయ ఇందన వనరుల వారోత్సవాలు ప్రతి సంవత్సరం డిసెంబరు 14వ తేది నుంచి 20 వ తేది వరకు నిర్వహించటం జరుగుతుందన్నారు. వారోత్సవాలలో విద్యుత్ వంటి ఇందన వనరులను వృధా చేయకుండా పొదుపుగా వినియోగించటం పై ప్రజలకు ముఖ్యంగా మహిళలకు, విధ్యార్ధులకు, యువతకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. కార్యాలయాలతో పాటు, ఇంటిలోను అవసరం లేనప్పుడు తప్పనిసరిగా లైట్లు, ఫ్యాన్లు ఆపివేయాలన్నారు. విద్యుత్ తక్కువగా వినియోగించే స్టార్ రేటింగ్ ఎలక్ట్రానిక్ గృహోపకరణాలను, ఇతర ఉపకరణాలను మాత్రమే వినియోగించాలన్నారు. సోలార్ వంటి పునరాత్పక ఇందన వనరుల వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యతతో ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు రూఫ్ టాప్ సోలార్ పధకం ద్వారా రాయితీలు అందిస్తున్నారని చెప్పారు. విద్యుత్ పొదుపు చేయటంలోను ,వృధాను అరికట్టడంలో ఇతరులకు ఆదర్శంగా ఉండేలా ప్రజల్లో మార్పు రావాలని ఆకాక్షించారు. ఎనర్జీ ఎఫిషియన్స్ లో దేశంలోనే రాష్ట్రం అవార్డు సాధించందని, ఇదే స్ఫూర్తిని కోనసాగించాలన్నారు.

ర్యాలీలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, సీపీడీసీఎల్ ఎస్ఈ చల్లా రమేష్, సీఆర్డఏ సర్కిల్ ఎస్ఈ ఎం శ్రీనివాసరావు, ఈఈ కే సత్యనారాయణ, డీఈలు శ్రీనివాసబాబు, నాగేశ్వరరావు, జె హరిబాబు , సూర్యప్రకాష్, ఎస్ఏఓ రామిరెడ్డి, ఏడీఈలు బి రాజమోహనరావు, ఎన్ గురవయ్య, ముస్తాక్ అహ్మద్, జి సురేష్ బాబు, రమేష్, కే సాంబశివరావు, సీపీడీసీఎల్, సీఆర్డీఏ సర్కిల్ ఉద్యోగులు పాల్గొన్నారు.
నగర పాలక సంస్థ, గుంటూరు
పత్రికా ప్రకటన

# మెరుగైన పారిశుధ్యం ..




గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యం తద్వారా స్వచ్ఛమైన వాతావరణం అందించేలా ప్రజారోగ్య విభాగం నుండి ప్రత్యేక కృషి చేస్తున్నామని, మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) కూడా ప్రజలకు వ్యర్ధాల నిర్వహణపై అవగాహన కల్గించడంలో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు, మెప్మా ఆర్పీలు, సిఓ, సిఎంఎంలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛ గుంటూరు ప్రతి ఒక్కరి లక్ష్యంగా అధికారులు, కార్మికులు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుంటూరు నగరం ప్రత్యేక స్థానంలో నిలిచిందని, ఆ స్థానాన్ని కొనసాగించాల్సిన భాధ్యత ఉందన్నారు. వార్డ్ సచివాలయాల పరిధిలోని మైక్రో ప్యాకెట్ ల వారీగా ప్రజారోగ్య కార్మికులు చెత్త సేకరణ చేస్తున్నారని, ఆర్పీలు ప్రతి రోజు ఆయా ప్రాంతాల్లో చెత్త సేకరణ చేస్తుంది, లేనిదీ, తడిపొడిగా వేరు చేసి ఇస్తున్నారా అని పరిశీలన చేయడంతో పాటు, ప్రజలకు వ్యర్ధాల నిర్వహణపై అవగాహన కల్గించాలన్నారు. సదరు పర్యవేక్షణ విధులకు పారితోషికంతో పాటు, ప్రత్యేకంగా ఐడి కార్డ్ లు, డ్రస్ లను అందిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో నగరంలో వ్యర్ధాల నిర్వహణ, ఇతర అంశాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్ధిక తోడ్పాటు అందేలా చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఉపా సెల్ పిఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వ్యర్ధాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించండి




**గుంటూరు డిసెంబర్ 16 (లక్ష్యం న్యూస్ )**
నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు మెరుగైన పారిశుధ్యం తద్వారా స్వచ్ఛమైన వాతావరణం అందించేలా ప్రజారోగ్య విభాగం నుండి ప్రత్యేక కృషి చేస్తున్నామని, మెప్మా రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీ) కూడా ప్రజలకు వ్యర్ధాల నిర్వహణపై అవగాహన కల్గించడంలో భాగస్వాములు కావాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రజారోగ్య కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు, మెప్మా ఆర్పీలు, సిఓ, సిఎంఎంలతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, స్వచ్ఛ గుంటూరు ప్రతి ఒక్కరి లక్ష్యంగా అధికారులు, కార్మికులు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుంటూరు నగరం ప్రత్యేక స్థానంలో నిలిచిందని, ఆ స్థానాన్ని కొనసాగించాల్సిన భాధ్యత ఉందన్నారు. వార్డ్ సచివాలయాల పరిధిలోని మైక్రో ప్యాకెట్ ల వారీగా ప్రజారోగ్య కార్మికులు చెత్త సేకరణ చేస్తున్నారని, ఆర్పీలు ప్రతి రోజు ఆయా ప్రాంతాల్లో చెత్త సేకరణ చేస్తుంది, లేనిదీ, తడిపొడిగా వేరు చేసి ఇస్తున్నారా అని పరిశీలన చేయడంతో పాటు, ప్రజలకు వ్యర్ధాల నిర్వహణపై అవగాహన కల్గించాలన్నారు. సదరు పర్యవేక్షణ విధులకు పారితోషికంతో పాటు, ప్రత్యేకంగా ఐడి కార్డ్ లు, డ్రస్ లను అందిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో నగరంలో వ్యర్ధాల నిర్వహణ, ఇతర అంశాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్ధిక తోడ్పాటు అందేలా చర్యలు తీసుకోబోతున్నామని తెలిపారు.
సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, ఉపా సెల్ పిఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటు

కరీంనగర్, డిసెంబర్ 16,లక్ష్యంన్యూస్: : రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీరాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక

# దివ్య వృక్షాల పెంపకంపై టీటీడీ దూరదృష్టి

**తిరుమల, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:**
దేశంలోనే తొలిసారిగా ఆధ్యాత్మికతతో పాటు పర్యావరణ పరిరక్షణకు దిశానిర్దేశం చేసే దివ్య వృక్షాల ప్రాజెక్టుకు టీటీడీ శ్రీకారం చుట్టింది. సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు వెల్లడించారు. ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం ప్రాచీన, ఆగమ శాస్త్రాలకు అనుగుణమైన హిందూ దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్య వృక్షాలను టీటీడీ స్వయంగా పెంచి, పరిరక్షించి వినియోగించడమేనన్నారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో రూపొందించిన తిరుమల అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు ఉంటుందన్నారు. సంప్రదాయాల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు ఉపయోగపడే బాధ్యతాయుత పాలనకు ఇది నిదర్శనమని బీ.ఆర్ నాయుడు అన్నారు.ధ్వజస్తంభం కేవలం నిర్మాణాత్మక అంశం మాత్రమే కాదు. అది భౌతిక లోకానికి, దైవ లోకానికి మధ్య ఉన్న శాశ్వత బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఆలయ ప్రాంగణంలో నిటారుగా నిలిచి ఉండే ధ్వజస్తంభం భక్తి, పవిత్రత, దైవ సన్నిధిని ప్రతిబింబిస్తుంది. ఆగమశాస్త్రాల ప్రకారం ధ్వజస్తంభం నిటారుగా పెరిగిన ఒకే చెట్టుకు చెందిన పవిత్ర వృక్ష కాండంతో తయారు చేయాలి. ఆ వృక్షాన్ని ఆధ్యాత్మిక, జ్యోతిష్య, విధి విధానాలకు అనుగుణంగా ఎంపిక చేసి, ఏళ్ల తరబడి సంరక్షించి, ఆపై శాస్త్రోక్తంగా కైంకర్యాలు నిర్వహించిన అనంతరం వినియోగిస్తారు.
ఆగమ సంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు, ఏగిశా (ఇండియన్ కినో), టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిటారుగా పెరిగే స్వభావం కలిగి ఉండటం వల్ల ధ్వజస్తంభం అవసరాలకు అనుకూలంగా ఉంటాయి. పరిపక్వత చెందిన తర్వాత ఆ వృక్షాన్ని శాస్త్రోక్తంగా పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లాంటి అత్యంత పవిత్ర ఆలయాల్లో స్వర్ణ కవచంతో అలంకరిస్తారు. ఇక రాజగోపురం, గర్భగుడి విమానం మధ్య పవిత్ర ప్రదేశంలో ప్రతిష్ఠించే ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఆవిష్కరిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల ప్రారంభాన్ని ప్రకటించే ఈ ధ్వజారోహణం సమస్త లోకాల్లోని దేవతలను ఆహ్వానించే శుభ సూచకంగా నిలుస్తుంది.ఇక దేశవ్యాప్తంగా 60కి పైగా ఆలయాలను టీటీడీ నిర్వహిస్తోంది. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాలను ఆగమ నియమాలకు అనుగుణంగా నిర్మించే బాధ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ దివ్య వృక్షాల ప్రాజెక్టును అత్యంత దూరదృష్టితో ప్రారంభిస్తోంది. ఈ ప్రాజెక్టు ద్వారా కాలక్రమేణ మార్పు అవసరమైన ధ్వజస్తంభాల స్థానంలో శాస్త్రోక్తంగా కొత్త ధ్వజస్తంభాలను ఏర్పాటు చేస్తారు. భవిష్యత్తులో టీటీడీ నిర్మించనున్న ఆలయాలకు అవసరమైన ధ్వజస్తంభాల కోసం పవిత్రమైన కలపను ముందుగానే సిద్ధం చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం.ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో భాగంగా సుమారు 100 ఎకరాల విస్తీర్ణంలో దివ్య వృక్షాల ప్రాజెక్టు కోసం కేటాయించాలని టీటీడీ బోర్డు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు అమలుతో, ధ్వజస్తంభాల కోసం అవసరమైన దివ్య వృక్షాలను స్వయంగా పెంచే తొలి దేవాలయ సంస్థగా టీటీడీ దేశంలో చరిత్ర సృష్టించనుంది. దీని ద్వారా ఆగమ శుద్ధి, ఆధ్యాత్మిక పవిత్రత, పర్యావరణ బాధ్యత, సంస్థాగత స్వావలంబనను తరతరాలకు కొనసాగించగలుగుతామని టీటీడీ స్పష్టం చేసింది.

**ఇక థర్డ్ పార్టీ తనిఖీలు**

కల్తీ నెయ్యి, నకిలీ పట్టు దుపట్టాలకు సంబంధించిన కేసుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న సేకరణ, నాణ్యత తనిఖీ వ్యవస్థలను బలోపేతం చేయాలని టీటీడీ భావిస్తోంది. నెయ్యి కల్తీ కేసుపై ప్రస్తుత దర్యాప్తులో సరఫరా గొలుసులో తీవ్రమైన లోపాలు వెల్లడయ్యాయని, నాణ్యత, జవాబుదారీతనం నిర్ధారించడానికి స్పష్టమైన, ఏకరీతి సేకరణ వ్యవస్థ అవసరాన్ని టీటీడీ ఆలోచన చేస్తోంది సేకరణలో లొసుగులను నిలిపివేయడానికి సమగ్ర సేకరణ మాన్యువల్ అవసరమని ట్రస్ట్ బోర్డు భావించిందని ఓ అధికారి తెలిపారు. థర్డ్ పార్టీ సర్టిఫికేషన్ విషయంలో భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ నిబంధనలకు అనుగుణంగా స్పష్టంగా నిర్వచించిన విధానాలు, సరఫరా గొలుసులను బలోపేతం చేయాలని టీటీడీ భావించింది. కల్తీని, నాణ్యత లేని సామాగ్రిని అడ్డుకోవడం, ఆలయ సంబంధిత సేవలకు ఉపయోగించే పదార్థాలపై విశ్వాసాన్ని పునరుద్ధరించడం దీని లక్ష్యమని



అధికారి తెలిపారు.కొత్త మాన్యువల్ ట్రస్ట్.. టీటీడీ చేసే అన్ని కొనుగోళ్లకు మార్గదర్శకంగా పనిచేస్తుంది. ఇది ఉత్పత్తి వివరణలు, నమూనా సేకరణ, నిర్వహణ, నాణ్యత తనిఖీలు, సరఫరా ఒప్పందాలు, డెలివరీ షెడ్యూల్‌లు, సరఫరాదారులకు సాంకేతిక, ఆర్థిక అర్హత ప్రమాణాలకు సంబంధించిన విధానాలను చెబుతుంది. టీటీడీ తీసుకురాబోయే కొత్త వ్యవస్థకు అంతర్గత ప్రయోగశాల పరీక్ష కోసం స్పష్టమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలతో పాటు, తప్పనిసరి థర్డ్ పార్టీ ధృవీకరణ అవసరం. అన్ని సేకరణలు ఈఖాంఎ, ఇతర వర్తించే నియమాలను కచ్చితంగా పాటించాలి.ఆలయ పూజలు, అన్నదానం, వసతి, ఇతర కార్యకలాపాల కోసం దాదాపు 300 రకాల సామాగ్రిని సేకరించడానికి టీటీడీ ప్రతి సంవత్సరం సుమారు రూ.700 కోట్లు ఖర్చు చేస్తుంది. నెయ్యి ఒక్కటే వార్షిక వ్యయం దాదాపు రూ.70 కోట్లు. గిడ్డంగి సామర్థ్యం సరిపోకపోవడం, ఆధునిక నిల్వ పద్ధతులు లేకపోవడంపై టీటీడీ బోర్డు ఆలోచన చేస్తోంది. ఎందుకంటే ఇది జాబితా నిర్వహణ, మెటీరియల్ నాణ్యత రెండింటికీ ప్రమాదాలను కలిగిస్తుంది.సంస్కరణల్లో భాగంగా క్లైమెట్ కంట్రోల్ స్టోరేజ్, శాస్త్రీయ జాబితా నిర్వహణ వ్యవస్థలు, ఉష్ణోగ్రత, తేమ, పరిశుభ్రత ఆటోమేటెడ్ పర్యవేక్షణ, డిజిటల్ ట్రాకింగ్ విధానాలు, అగ్ని మరియు ఆహార-భద్రత-అనుకూల మౌలిక సదుపాయాలతో కూడిన అదనపు గిడ్డంగి సౌకర్యాలను తీసుకురావాలని టీటీడీ భావిస్తోంది.

# జగన్ కు రోజా షాక్

**తిరుపతి, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:**
వైసీపీ పార్టీలో ఫైర్ బ్రాండ్లలో మాజీ మంత్రి రోజా ఒకరు. జగన్మోహన్ రెడ్డి పట్ల వీర విధేయత ప్రదర్శించిన నేతల్లో కూడా ఆమె ముందుంటారు. అయితే ఇటీవల ఆమె పెద్దగా కనిపించడం లేదు. సహజంగానే సినీ పరిశ్రమకు చెందిన ఆమె బిజీగా ఉంటారు. అందుకే కనిపించడం లేదని అంత భావించారు. అయితే ఆమె హై కమాండ్ పై మనస్థాపంతోనే పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు ప్రచారం మొదలైంది. అయితే రోజాపై ఇటువంటి ప్రచారం కొత్త కాదు. మొన్నటి ఎన్నికల ఫలితాల తర్వాత కూడా ఇదే తరహా ప్రచారం నడిచింది. ఆమె తమిళ చిత్ర పరిశ్రమ వైపు మళ్లీ వెళ్ళినట్లు.. అక్కడే స్థిరపడతారని టాక్ నడిచింది. రాజకీయాలు విడిచి పెడతారని కూడా విశ్లేషణలు వచ్చాయి. కానీ ఆమె తిరిగి తాడేపల్లి ప్యాలెస్ లో హాజరయ్యారు. కూటమి ప్రభుత్వం పై విమర్శలు చేశారు. కానీ ఇప్పుడు ఉన్నఫలంగా కనిపించడం లేదు. ఇటీవల జరిగిన పరిణామాలతోనే ఆమె కనిపించడం లేదని తెలుస్తోంది.చిత్తూరు జిల్లా నగిరి నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించారు రోజా. రెండుసార్లు కూడా అతి కష్టం మీద గెలిచారు. 2019లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ప్రభంజనం ఇచ్చింది. ఆ సమయంలో సైతం నగిరి నుంచి తక్కువ మెజారిటీతో గెలిచారు రోజా. అయితే ఇందుకు సొంత పార్టీ నేతల వెన్నుపోటు కారణమని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేయకముందే దీనిపైనే రోజా ఫిర్యాదు చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన కొత్త కాబట్టి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక పట్టించుకోలేదు. అయితే 2019 ఎన్నికల్లో గెలిచిన తర్వాత రోజాకు మంత్రి పదవి ఇవ్వలేదు. అందుకు సొంత పార్టీ నేతలే అడ్డుకున్నారని ఆమె కన్నీటి పర్యంతం అయ్యారు. విస్తరణలో మంత్రి పదవి వచ్చాక అందరి లెక్క తేల్చుతానని హెచ్చరించారు. అయితే ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా, ఆపై మంత్రిగా వ్యవహరించిన రోజా సొంత పార్టీ వారిని లెక్క చేయలేదన్న విమర్శ ఉంది.మొన్నటి ఎన్నికల్లో రోజాకుటిక్కెట్టు ఇవ్వొద్దని సొంత పార్టీ నేతలే కోరారు. కానీ జగన్మోహన్ రెడ్డి ఆమెపై ఎంతో నమ్మకం ఉంచి టికెట్ ఇచ్చారు. అయితే ఆమె ఘోరంగా ఓడిపోయారు. ఎన్నికల పోలింగ్ జరిగిన నాడే సొంత పార్టీ నేతలపై విమర్శలు చేశారు. తమ పార్టీ నేతలే ప్రత్యర్థి తో చేతులు కలిపారని ఆరోపించారు. అయినా సరే తానే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. కానీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోయారు. అప్పుడు కూడా అధినేత జగన్మోహన్ రెడ్డికి సొంత పార్టీ నేతలపై ఫిర్యాదు చేశారు. ఆయన పట్టించుకోలేదు. అయితే ఇటీవల నగిరి నియోజకవర్గంలో రెండు మండలాలు టిడిపి ఖాతాలో పడ్డాయి. వైసీపీ ఎంపీపీలపై అవిశ్వాసం పెట్టి టీడీపీ కైవసం చేసుకుంది. దీనిపై కూడా హై కమాండ్ కు ఫిర్యాదు చేశారు రోజా. సొంత పార్టీ నేతలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కానీ జగన్ పట్టించుకోకపోయేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇక రాజకీయాలు చేయడం వేస్ట్ అని.. వైసీపీలో కొనసాగడం కష్టమేనని తన అనుచరుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. మరి రోజా ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి

# వైసీపీ బలమా... బలహీనతా...

**గుంటూరు డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:**
రాజకీయాలు ఎప్పుడూ ఒకే విధంగా సాగవు. ఒక్కోసారి ఊహించని మలుపులు తిరుగుతాయి. పరిస్థితులను గమనిస్తూ సరైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే నాయకులే రాజకీయాల్లో నిలదొక్కుకుంటారు. కొందరు రాజకీయాలను ఒక పోరాటంగా చూస్తే, మరికొందరు దాన్ని ఒక వ్యూహాత్మక ఆటలా భావిస్తారు. గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లే క్రమంలో అవసరమైతే నిర్ణయాలను మార్చుకోవడం, పొత్తులు పెట్టుకోవడం సాధారణమే. కానీ వైసీపీ మాత్రం మొదటి నుంచీ తనదైన ఆలోచనా విధానంతో ముందుకు సాగుతోంది.వైసీపీ అధినాయకత్వం పొత్తుల రాజకీయాలకు దూరంగా ఉండాలని స్పష్టమైన నిర్ణయంతో ఉంది. ఇతర పార్టీలతో కలిసి వెళ్లడం కంటే ఒంటరిగా బరిలోకి దిగడమే తమ సిద్ధాంతమని ఆ పార్టీ నేతలు పలుమార్లు చెప్పారు. ఈ విధానం వల్లే దేశ రాజకీయాల్లో వైసీపీని ప్రత్యేకంగా చూస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. దేశవ్యాప్తంగా చాలా పార్టీలు అవసరాన్ని బట్టి పొత్తులు పెట్టుకుని అధికారాన్ని సాధించాయి. అది తప్పు కాదని, రాజకీయాల్లో సాధారణ వ్యూహమేనని భావిస్తారు. అయినప్పటికీ వైసీపీ మాత్రం సింగిల్‌గా పోటీ చేయడమే తన గుర్తింపుగా కొనసాగిస్తోంది.కాలక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులు బాగా మారాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బలమైన ఎన్డీయే కూటమి అధికారంలో ఉంది. భవిష్యత్తులో 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మూడు ప్రధాన పార్టీలు తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో వైసీపీ మళ్లీ ఒంటరిగానే బరిలోకి దిగాల్సి ఉంటుంది. ఇతర పార్టీలతో కలిసి వెళ్లే ఆలోచన ఆ పార్టీకి లేదనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.వామపక్షాలు, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ వంటి పార్టీలను కలుపుకుని వైసీపీ ఒక ప్రతిపక్ష కూటమిని ఏర్పాటు చేసే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. కానీ పార్టీ అధినాయకత్వం ఆ దిశగా ఆసక్తి చూపడం లేదని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో 2029లో కూటమి రాజకీయాల ముందు వైసీపీ అవకాశాలు ఎలా ఉంటాయన్న అంశంపై పార్టీ లోపల కూడా ఆలోచనలు జరుగుతున్నాయట.ఇదే సందర్భంలో నెల్లూరు జిల్లా కు చెందిన మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గతంలో చేసిన వ్యాఖ్యలు మళ్లీ చర్చకు వస్తున్నాయి. అప్పట్లో బీజేపీ తో పొత్తు పెట్టుకుని ఉండాల్సిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇది ఒక్కరి మాట మాత్రమే కాదు, చాలామందిలో ఇలాంటి భావన ఉందని అంటున్నారు. కారణం కేంద్రంలో బీజేపీ బలంగా ఉండటం, ఆ పార్టీ మద్దతుతో రాష్ట్రంలో గెలుపు సులువవుతుందన్న అంచనా.అయితే బీజేపీతో పొత్తు పెట్టుకుంటే వైసీపీకి కొంత ఓటు బ్యాంకు దూరమవుతుందన్న భయం అధినాయకత్వంలో ఉందని ప్రచారం. మరోవైపు బీజేపీ కూడా వైసీపీతో కలిసి రావడానికి ఆసక్తి చూపడం లేదని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. చంద్రబాబు నాయుడు తో సన్నిహితంగా ఉండడానికే బీజేపీ ప్రాధాన్యం ఇస్తోందని, జాతీయ స్థాయిలో ఆయన పాత్ర కీలకమని ఆ పార్టీ భావిస్తోందని అంటున్నారు. ఈ పరిణామాలన్నింటిని చూస్తే 2024కు ముందు పరిస్థితులు ఎలా ఉన్నా, ఇప్పటి రాజకీయ సమీకరణల్లో వైసీపీ?బీజేపీ పొత్తు సాధ్యమయ్యే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. భవిష్యత్తులో రాజకీయాలు ఎలాంటి మలుపు తిరుగుతాయో చూడాల్సిందే అని విశ్లేషకులు అంటున్నారు.

# తెరపైకి మంత్రివర్గ ప్రక్షాళన

**విజయవాడ, డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:**
రాష్ట్ర రాజకీయాల్లో మంత్రివర్గ ప్రక్షాళన అంశం మళ్లీ చర్చకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండేళ్ల పాలన దిశగా అడుగులు వేస్తుండటంతో, ఈ సమయంలో మంత్రివర్గంలో మార్పులు ఉంటాయా లేదా అనే ఆసక్తి పార్టీ వర్గాల్లో పెరిగింది. చాలా మంది నేతలు ఈ అవకాశంపై ఆశలు పెట్టుకున్నారు. దాదాపు పది నుంచి పదిహేను మంది వరకు మంత్రి పదవి కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. వీరిలో అనుభవజ్ఞులైన సీనియర్లతో పాటు తొలిసారి అవకాశం కోసం ఎదురుచూస్తున్న జూనియర్లు కూడా ఉన్నారు.కొద్ది నెలల క్రితమే మంత్రివర్గంలో మార్పులు జరుగుతాయన్న ప్రచారం జోరుగా సాగింది. కొందరు మంత్రుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారన్న వార్తలు రావడంతో, వారిని తప్పించి కొత్తవారికి అవకాశం ఇస్తారనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో ఏర్పడింది. అయితే ఆ తర్వాత ఈ అంశం అనూహ్యంగా తెరమరుగైంది. అప్పటి నుంచి మంత్రివర్గ ప్రక్షాళనపై స్పష్టత రాకపోవడంతో నేతల్లో అయోమయం నెలకొంది.ఇప్పుడు మళ్లీ ఈ విషయం టిడిపి లో చర్చకు వస్తోంది. ఉత్తరాంధ్రలోని విశాఖపట్నం నుంచి దక్షిణాంధ్రలోని చిత్తూరు వరకు పలువురు కీలక నాయకులు మంత్రి పదవి కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలతో పాటు కొంతమంది ఎమ్మెల్సీలు కూడా ఈ రేసులో ఉన్నట్లు సమాచారం. పార్టీ కోసం కష్టపడ్డామని, తమకు అవకాశం ఇవ్వాలనే భావనతో వారు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.అయితే, ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి ఇప్పటివరకు పూర్తిగా దృష్టి పెట్టలేదన్న అభిప్రాయం ఉంది. అసలు ఈసారి మంత్రివర్గ ప్రక్షాళన ఉండకపోవచ్చన్న మాట కూడా పార్టీలో వినిపిస్తోంది. గతంలో 2014 నుంచి 2019 మధ్య కాలంలో ఒకసారి మాత్రమే చిన్నపాటి మార్పులు చేశారు. అప్పట్లో ఒకరిద్దరు మంత్రులను మార్చి మిగిలిన వారిని కొనసాగించారు. ఆ విధానమే ఇప్పుడు కూడా అనుసరించే అవకాశం ఉందని కొందరు నేతలు అంటున్నారు.వైసీపీ పాలనలో మొత్తం మంత్రివర్గాన్ని మార్చిన విధానం అప్పట్లో పెద్ద చర్చకు దారి తీసింది. ఒకరిద్దరిని తప్ప మిగిలిన వారందరినీ తొలగించి కొత్తవారిని తీసుకోవడం వల్ల శాఖల పనితీరుపై ప్రభావం పడిందన్న విమర్శలు వచ్చాయి. అదే పరిస్థితి మళ్లీ రాకూడదన్న ఆలోచనతో చంద్రబాబు వ్యవహరిస్తున్నారని పార్టీ వర్గాల అంచనా. ప్రస్తుతం ఒక మంత్రి పదవి ఖాళీగా ఉండగా, అవసరమైతే మరో రెండు లేదా మూడు స్థానాల్లో మాత్రమే మార్పులు చేసే అవకాశముందని చెబుతున్నారు. చివరికి ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాలి, కానీ ఆశావహుల ఎదురుచూపులు మాత్రం ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

# ప్రియాంక గాంధీతో పీకే మంతనాలు!



**న్యూఢిల్లీ, డిసెంబర్ 15, లక్ష్యంన్యూస్:**
రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండరు, శాశ్వత శత్రువులు ఉండరు.. ఉండేది కేవలం శాశ్వత ప్రయోజనాలు మాత్రమే. ఈ నానుడిని నిజం చేస్తూ.. ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీతో భేటీ కావడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఒకప్పుడు కాంగ్రెస్ నాయకత్వంపై అసహనంతో సొంత కుంపటి పెట్టుకున్న పీకే, ఇప్పుడు మళ్లీ అదే పార్టీ గడప తొక్కడానికి ప్రధాన కారణం.. ఇటీవలి బీహార్ ఎన్నికల ఫలితాలే అని చెప్పొచ్చు. ఇటు కాంగ్రెస్, అటు జన్ సురాజ్.. రెండూ ఘోర పరాజయాన్ని చవిచూసిన వేళ, ఈ కలయిక భవిష్యత్ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చబోతోందా అనే ఆసక్తి నెలకొంది.పీకే ? ప్రియాంకల భేటీకి కారణం బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే అని నిస్సందేహంగా చెప్పవచ్చు. ప్రశాంత్ కిశోర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా స్థాపించిన జన్ సురాజ్ పార్టీకి బీహార్ ప్రజలు గట్టి షాక్ ఇచ్చారు. మొత్తం 238 స్థానాల్లో పోటీ చేస్తే, ఒక్క సీటు కూడా గెలవకపోగా.. ఏకంగా 236 చోట్ల డిపాజిట్లు గల్లంతయ్యాయి. “వ్యూహకర్తగా గెలిపించడం వేరు.. నాయకుడిగా గెలవడం వేరు” అనే సత్యాన్ని ఈ ఫలితాలు పీకేకి రుచి చూపించాయి.మరోవైపు కాంగ్రెస్ పరిస్థితి కూడా అంతకంటే భిన్నంగా ఏమీ లేదు. మహాకూటమిలో భాగంగా 61 సీట్లలో పోటీ చేసిన హస్తం పార్టీ, కేవలం 6 సీట్లకే పరిమితమైంది. ఈ ఫలితాలు రెండు పార్టీల అస్తిత్వాన్నే ప్రశ్నించేలా మారాయి. ఈ నేపథ్యంలోనే, ఇద్దరు పరాజితులు కలిసి భవిష్యత్ ప్రయాణం సాగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.నిజానికి ప్రశాంత్ కిశోర్ కాంగ్రెస్ గూటికి చేరడం ఇది కొత్తేమీ కాదు. జేడీయూ నుంచి బయటకు వచ్చాక, ఆయన కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవనం కోసం ఒక బృహత్తర ప్రణాళికను సోనియా గాంధీకి సమర్పించారు. గాంధీ కుటుంబం కాని వ్యక్తికి పార్టీ పగ్గాలు అప్పజెప్పడం దగ్గరి నుంచి, సంస్థాగత నిర్మాణం వరకు అనేక సంచలనాత్మక మార్పులను ఆయన సూచించారు. అయితే, సోనియా గాంధీ ఆ నివేదిక పరిశీలనకు ఒక కమిటీని వేసి, పీకేను ఆ కమిటీలో ఒక సభ్యుడిగా చేరమన్నారు. కానీ, నిర్ణయాధికారాలు లేని కమిటీలో ఉండలేనని, తనకు ఫ్రీ హ్యాండ్ కావాలని పీకే పట్టుబట్టడంతో ఆ చర్చలు విఫలమయ్యాయి. ఆ తర్వాతే ఆయన జన్ సురాజ్ యాత్రను ప్రారంభించారు.సోనియా గాంధీ హయాంలో విఫలమైన చర్చలు, ఇప్పుడు ప్రియాంక గాంధీ చొరవతో మళ్లీ చిగురించడం ఆసక్తికరం. ప్రస్తుతం కాంగ్రెస్ లో రాహుల్ గాంధీ తర్వాత అత్యంత క్రియాశీలకంగా ఉన్నది ప్రియాంకే. ఆమెతో పీకే భేటీ అవ్వడం వెనుక రెండు ప్రధాన కారణాలు కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో సొంత పార్టీని నిర్మించి, క్యాడర్ ను తయారు చేసుకోవడం ఎంత కష్టమో పీకేకి బీహార్ ఎన్నికలు అర్థం చేయించాయి. ఇప్పటికే బలమైన ఓటు బ్యాంకు, చరిత్ర ఉన్న కాంగ్రెస్ లాంటి ప్లాట్ ఫామ్ పై తన వ్యూహాలను అమలు చేయడం సులువని ఆయన భావిస్తుండవచ్చు. వరుస ఓటములతో కునారిల్లుతున్న కాంగ్రెస్ కు, కేవలం సిద్ధాంతాలు మాత్రమే సరిపోవు.. గెలిచే వ్యూహం కావాలి. ఆ లోటును భర్తీ చేయగల సత్తా పీకేకి ఉందని అధిష్టానం నమ్ముతోంది.తాజా సమాచారం ప్రకారం, ప్రశాంత్ కిశోర్ మళ్లీ కాంగ్రెస్ కోసం పనిచేసేందుకు కొన్ని తాజా ప్రతిపాదనలతో వచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఈసారి ఆయన పాత్ర కేవలం ఎన్నికల వ్యూహకర్త గా ఉంటుందా? లేక పార్టీలో చేరి కీలక పదవిని చేపడతారా? అన్నది తేలాల్సి ఉంది. జన్ సురాజ్ ను కాంగ్రెస్ లో విలీనం చేస్తారా అనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో, టికెట్ల కేటాయింపులో తనకు స్పష్టమైన పాత్ర కావాలని పీకే కోరుతున్నట్లు సమాచారం.మొత్తానికి, బీహార్ ఎన్నికల ఫలితాలు ప్రశాంత్ కిశోర్ కు వాస్తవికతను, కాంగ్రెస్ కు అనివార్యతను గుర్తుచేశాయి. ప్రశాంత్ కిశోర్ దగ్గర బ్లూ ప్రింట్ ఉంది, కాంగ్రెస్ దగ్గర బ్రాండ్ ఉంది. ఈ రెండూ కలిస్తేనే బీజేపీ వంటి బలమైన శక్తిని ఎదుర్కోగలమని ఇరువురూ గ్రహించినట్లు కనిపిస్తోంది. ప్రియాంక గాంధీతో జరిగిన ఈ భేటీ.. కేవలం చర్చలకే పరిమితమవుతుందా లేక కాంగ్రెస్ వార్ రూమ్ లో పీకే మళ్లీ చక్రం తిప్పుతారా అనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

# ప్రతికూలతను..
## అనుకూలంగా మార్చుకొని

**శ్రీకాకుళం డిసెంబర్ 16, లక్ష్యంన్యూస్:**
కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుయువ రాజకీయ నాయకుల్లో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోడీఇద్దరి విశ్వాసాన్ని పొందిన నేతగా ఆయనకు పేరుంది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ప్రావీణ్యం ఉండటంతో పాటు పార్లమెంటులో ఏ అంశంపైనైనా ధైర్యంగా, స్పష్టంగా మాట్లాడగల నైపుణ్యం ఆయనకు ఉంది. ఈ లక్షణాలే ఆయనకు నలభై ఏళ్ల వయసు కూడా రాకముందే కేంద్రంలోని కీలకమైన శాఖ బాధ్యతలు అప్పగించే స్థాయికి తీసుకెళ్లాయి. అలా ఆయనకు పౌర విమానయాన శాఖ బాధ్యతలు లభించాయిఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన యువ నేతకు కేబినెట్ హోదా రావడంతో, ఇంత పెద్ద బాధ్యతను ఆయన సమర్థంగా నిర్వర్తించగలరా అన్న సందేహాలు మొదట్లో కొందరిలో కనిపించాయి. కానీ నెమ్మదిగా తన పనితీరుతో ఆ అనుమానాలను తగ్గిస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది జూన్ నెలలో ఆయనకు పెద్ద సవాల్ ఎదురైంది. గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ సమీపంలో ఎయిర్ ఇండియా ( విమానం ప్రమాదానికి గురై సుమారు 250 మంది ప్రాణాలు కోల్పోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనలో సంస్థ నిర్లక్ష్యం ఉందనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. అప్పట్లో విమానయాన రంగంపై ప్రభుత్వ పర్యవేక్షణ మరింత బలంగా ఉండాలన్న విమర్శలు వినిపించాయి.ఈ ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపిస్తామని కేంద్ర మంత్రి హోదాలో రామ్మోహన్ నాయుడు స్పష్టంగా ప్రకటించారు. ఆ ఘటనపై రూమర్స్ తగ్గకముందే మరో పెద్ద సమస్య తలెత్తింది. ఇండిగో సంస్థకు సంబంధించిన వివాదాలు ఒక్కసారిగా జాతీయస్థాయిలో చర్చకు వచ్చాయి. దీనితో ప్రతిపక్షాలు మాత్రమే కాకుండా జాతీయ మీడియా కూడా ఆయనపై ప్రశ్నల వర్షం కురిపించింది. పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండటంతో ఒకవైపు సభలో సమాధానాలు ఇవ్వడం, మరోవైపు మీడియాను ఎదుర్కోవడం, అదే సమయంలో సంబంధిత శాఖాపరమైన చర్యలు చేపట్టడం వల్ల ఆయన తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు.రామ్మోహన్ నాయుడు రాజకీయంగా ఇబ్బందుల్లో పడ్డారని, ఆయన పదవికే ముప్పు ఉందన్న ప్రచారం కూడా జరిగింది. అయితే ఈ దశలోనే ఆయన తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు. పార్లమెంటులో ఇచ్చిన సమర్థవంతమైన సమాధానాలతో విమానయాన రంగం మోనోపలీ అవుతోందన్న ఆరోపణలకు తగిన వివరణ ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని దేశీయ విమానయాన రంగంలో సంస్కరణలు తీసుకువస్తున్నామని వివరించారు. ప్రయాణికుల భద్రత, సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంగా చెప్పారుజాతీయ టీవీ చర్చల్లో కూడా ఆయన ధైర్యంగా తన వాదనలు వినిపించారు. ఫలితంగా విమర్శలు క్రమంగా తగ్గాయి. ఒక సంఘటన వల్ల వచ్చిన ప్రతికూలతను తనకు అనుకూలంగా మలుచుకోవడంలో ఆయన కొంతవరకు విజయవంతమయ్యారని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. మంచి లేదా చెడు కారణమైనా, ఈ పరిణామాలతో దేశవ్యాప్తంగా ఆయన పేరు మరింతగా వినిపించింది. యువ కేంద్ర మంత్రిగా రామ్మోహన్ నాయుడు ముందున్న రోజుల్లో ఎలా రాణిస్తారన్న ఆసక్తి ఇప్పుడు మరింత పెరిగిందని చెప్పాలి.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO